సూర్య 18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 293

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. పంచమి రా.9.16, భరణి ఉ.6.34, తదుపరి కృత్తిక తె.5.07 వర్జ్యం ఉ.8.42 నుంచి 10.22 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.24 నుంచి 5.13 వరకు

## బెంగాల్ వరదలపై మమత రెండో లేఖ



6 లో

- కేంద్రం వెంటనే నిధులు మంజూరు చేయాలి
- రాష్ట్రం అనుమతి లేకుండా నీటి విడుదల వల్లే అనేక జిల్లాలు నీట మునిగాయి
- రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదు

## రాహుల్ దేశాన్నే వ్యతిరేకిస్తున్నారు



6 లో

- ఈ ప్రవర్తనను దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు
- మోదీ గొప్పతనాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించాలి
- కాంగ్రెస్ ఎప్పుడూ దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతోంది

### భారత్‌కు అమెరికా అత్యాధునిక
# కిల్లర్ డ్రోన్‌లు

- భారత్ - అమెరికా మధ్య కీలక ఒప్పందం
- జెట్ ఇంజిన్‌లు, మందుగుండు సామగ్రి, ఆయుధాల తయారీపై రోడ్ మ్యాప్
- రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజినీరింగ్, భద్రతకు మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తి
- 297 పురాతన వస్తువులను ఇండియాకు తిరిగి ఇచ్చిన అమెరికా
- క్వాడ్ సమ్మిట్‌లో ప్రధాని మోడీపై ప్రపంచ నేతల ప్రశంసలు



6 లో

ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రధాని హోదాలో మోడీ తొమ్మిదో సారి అమెరికాలో పర్యటిస్తున్నారు. మూడు రోజుల అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ న్యూయార్క్‌లో మోడీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదికగా నిలిచింది. అంతకు ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతులతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. భారత్ నుంచి అపురూపమైన బహుమతులను బైడెన్ దంపతులకు బహుకరించారు.

# పాక్‌తో చర్చల్లేవ్

- ఉగ్రవాదాన్ని పాతి పెడతాం
- 30 ఏళ్లుగా ఉగ్రవాదం వల్ల 40 వేల మంది చనిపోయారు
- బుల్లెట్‌కు బుల్లెట్ తోనే సమాధానం
- ఉగ్రవాదం అంతమయ్యే వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదు
- ఆర్టికల్ 370ని ఏ శక్తీ తిరిగి తీసుకురాలేదు
- ప్రతిపక్షాలపై కేంద్రమంత్రి అమిత్ షా విమర్శలు

ఉగ్రవాదం అంతం అయ్యే వరకు పాకిస్థాన్తో చర్చలు ఉండవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. రద్దు అయిన 370 అధికరణాన్ని తిరిగి తీసుకువస్తామన్న ప్రతిపక్షాల ప్రకటనలపై షా తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాల వైఖరిని వ్యతిరేకించారు. అంతేకాకుండా రాళ్లు రువ్వేవాళ్లను జమ్మూకశ్మీర్లో ఎప్పటికీ విడుదల చేయబోమని అన్నారు.



6 లో

## శ్రీలంక అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకే

- రెండ్ రౌండ్ కౌంటింగ్ లో దిసనాయకే విజయం
- తొలి ప్రాధాన్యతా ఓట్లలో ఎవరికీ దక్కని 50శాతం మెజారిటీ
- పోలైన ఓట్లలో దిసనాయకేకు 42.31 శాతం ఓట్లు



6 లో

### ఇప్పుడు కాకపోతే
# ఇంకెప్పుడు..?

- బీసీలు రాజకీయ పార్టీ పెట్టాల్సిందే
- రాజ్యాధికారంలో వాటా కై పోరాటం చేయాలి
- తెలంగాణకు చివరి ఓసీ సీఎం రేవంత్ రెడ్డే
- రాబోయే రోజుల్లో వచ్చేది బీసీ సీఎమ్మే
- బీసీలు తెగించి పోరాడే సమయం అసన్నమైంది
- బీసీ నేతల సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ వీహెచ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తదితర నేతలు

తెలంగాణలో బీసీలు తెగించి పోరాడే సమయం అసన్నమైనదని పలువురు బీసీ నేతలు వ్యాఖ్యానించారు. రాజ్యాధికారం కోసం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు పోరాటం చేస్తామని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ వాదం బలంగా ఉందని, రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయని, బీసీల్లో వచ్చిన చైతన్యం చూసి ఆయా పార్టీల అగ్రనేతల్లో వణుకు మొదలయ్యిందన్నారు.



7 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### నా హయాంలో
# అధికారంలోకి వచ్చాం

## 9 నెలల్లో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదు : రేవంత్

- మెరుగైన పార్లమెంట్ ఫలితాలు సాధించాం
- పార్టీ నాయకత్వం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించినందుకు కృతజ్ఞతలు
- కష్టపడిన వారికి పదవులు ఇస్తాం
- రాష్ట్రంలో అర్హులైన వారికి హెల్త్ కార్డులు ఇస్తాం
- ఇన్‌చార్జి మంత్రులు వారంలో రెండుసార్లు జిల్లాలో పర్యటించాలి
- సీఎం రేవంత్ రెడ్డి



3 లో

తెలంగాణ రాష్ట్రంలో తన హాయంలో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు ఆదివారం జరిగిన టిపిసిసి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

## అంతా ఇంతే!





అందుకేనేమో ఇక్కడి నుండి అందరూ అక్కడికి వెళ్తున్నారు సార్

### తెలంగాణలో 3 రోజులు
## భారీ వర్షాలు



3 లో

- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వాతావరణ శాఖ హెచ్చరిక

తెలంగాణలో రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదారాబాద్‌కు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# హైడ్రా దూకుడు

- 15 రోజుల తర్వాత మళ్లీ వస్తాం
- నల్ల చెరువు ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు
- నివాస సముదాయాలకు గడువు ఇచ్చిన హైడ్రా
- ఆదివారం 16 షెడ్లను కూల్చివేసిన అధికారులు
- నల్ల చెరువులో 14 ఎకరాల మేర కబ్జా జరిగినట్లు గుర్తింపు

దాదాపు రెండు వారాల తర్వాత హైడ్రా కూల్చివేతలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈసారి కూకట్పల్లి ఏరియాలో హైడ్రా ఆపరేషన్ మొదలైంది. కుకట్పల్లి నల్లచెరువులో ఆక్రమణల కూల్చివేతలు కొనసాగుతున్నాయి.



3 లో

## సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలి



7 లో

- తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుంది
- భార్య సోదరుడు బావమరిది కాకుండా ఏమవుతారు?
- రేవంత్ రెడ్డి తరచుగా చెప్పున్న ఫోర్త్ సిటీ కాదు.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ..
- కేటీఆర్ సంచలన కామెంట్స్

## మండలిలో భారత్‌కు అమెరికా మద్దతు



6 లో

- కోల్‌కతాలో సెమీ కండక్టర్ ప్లాంటు
- ప్లాంటుకు అవసరమైన టెక్నాలజీని అమెరికా సైన్యం, రక్షణశాఖలు సమకూరుస్తాయి
- ఈ ప్లాంటులో తొలివిడతలో దాదాపు 50 వేల యూనిట్ల ఉత్పత్తి
- ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చల వివరాలు వెల్లడించిన బైడెన్

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4

సోమవారం 23 సెప్టెంబర్ 2024

features@suryaa.com

# పరీక్షిత్తు జననం, ధృతరాష్ట్రుడి దేహత్యాగం

## శ్రీ మహాభాగవత కథ-3



వనం జ్వాలా నరసింహారావు

**కం. చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

భీష్మాచార్యుల మరణానంతరం, ఆయనకు ధర్మరాజాదులు అంతిమ సంస్కారాలు చేసిన తరువాత, శ్రీకృష్ణుడు హస్తినాపురంలో మరి కొన్ని రోజులున్నాడు. తరువాత ద్వారకానగారానికి ప్రయాణమయ్యాడు. సుభద్ర, ద్రౌపది, కుంతి, ఉత్తర, గాంధారి, ధృతరాష్ట్రుడు, విదురుడు, ధర్మరాజు ఇలా అందరూ శ్రీకృష్ణుడు బయల్దేరి పోతుంటే, ఆయనకు ఘనంగా వీడ్కోలు చెప్పారు. యమునా నదీ తీరంలోని కురుజాంగల, పాంచాల, శూరసేన దేశాలు దాటాడు. బ్రహ్మావర్తాన్ని, కురుక్షేత్రాన్ని, మత్స్య, సారస్వత, మరుధన్వ, సౌవీర, అభీర, సైంధవ దేశాలను దాటి, ద్వారకలో అంతర్భాగమైన ఆవార్త మండలానికి చేరుకొని అక్కడ నుండి ద్వారక నగరాన్ని చూసి, సూర్యాస్తమయం సమయానికి ద్వారక నగారానికి చేరుకున్నాడు శ్రీకృష్ణుడు. ఆయన రాకకు పురజనులంతా అమితంగా ఆనందపడ్డారు. ఇక ముందు ఆయన ఎక్కడికీ వెళ్లకుండా ద్వారకలోనే ఉండాలని ప్రార్థించారు వారంతా. ద్వారక రాజమార్గం ద్వారా ప్రయాణం చేసి, ఆయన, తల్లిదండ్రుల నివాసాలలోనికి వెళ్లి, దేవకికి, ఇతర ఏడుగురు తల్లులకు మొక్కాడు. అనంతరం ఏక కాలంలో పదహారువేల నూట ఎనిమిది మంది భార్యల భవనాలలోకి వెళ్లాడు. వాళ్ళతో సరససల్లాపాలు ఆడాడు.
ఇదిలా ఉండగా, అశ్వత్థామ కోపంతో ప్రయోగించిన బ్రహ్మశిరోనామ అస్త్రం బారినుండి ఉత్తర గర్భం శ్రీకృష్ణుడి దయవల్ల బతికింది కదా! గర్భస్థ శిశువును వాసుదేవుడు ఎలా రక్షించాడు? అలా రక్షించబడిన బాలుడు ఈ భూమ్మీద ఎన్ని సంవత్సరాలు జీవించాడు? అతడు ఎలాంటివాడు? ఏమి సాధించాడు? ఆయన తనువును ఎలా చాలించాడు అనే విషయాలను వరుసగా చెప్పడం ప్రారంభించాడు సూతుడు శౌనకాది మహా మునులు వింటుంటే.



అభిమన్యుడి భార్య గర్భంలో ఉన్న శిశువు పదినెలలు నిండేసరికి అశ్వత్థామ ప్రయోగించిన బాణానికి అంతులేని బాధపడుతూ ఆక్రోశించాడు. అలా ఆ బాలుడు చింతిస్తున్న సమయంలో అంగుష్ఠమాత్ర దేహంతో ఒక గద ధరించి విష్ణువు ఆ శిశువు ముందు ఆవిర్భవించాడు. అశ్వత్థామ వేసిన బ్రహ్మాస్త్రం వేడి తగలకుండా, గదను గిరగిరా తిప్పుతూ, శిశువుకు రక్షణ కలిగించి ఆనందాన్ని చేకూర్చాడు. బాణాగ్నిని గదతో ముక్కలు చేశాడు. చేసి, అదృశ్యమయ్యాడు. ఇది జరిగాక ఒక శుభ లగ్నంలో కుమారుడు పుట్టాడు ఉత్తరకు. విష్ణువు రక్షించడం వల్ల పుట్టాడు కనుక విష్ణురాతుడు అనే పేరుతో ప్రసిద్ధికెక్కుతాడని బ్రాహ్మణులు చెప్పారు. ధర్మరాజు అతడి భవిష్యత్ గురించి అడిగిన ప్రశ్నకు జవాబుగా, వారు, అతడు అఖండమైన కీర్తి గడిస్తాడని, విష్ణు భక్తుడు అవుతాడని చెప్పారు. చాలా సంవత్సరాలు జీవించిన తరువాత తక్షకుడు అనే సర్పం విషాగ్ని వలన తనకు మరణం ఉందని తెలుసుకుంటాడని అంటారు. శుకయోగి ద్వారా ఆత్మజ్ఞాన సంపన్నుడై, గంగానదీ తీరంలో శరీరాన్ని విడిచి పెడుతాడు అని జాతక ఫలం చెప్పారు.

తల్లి గర్భంలో ఉన్నప్పుడు చూసిన విభుడు, ఈ విశ్వమంతా ఉన్నాడు కాబట్టి, అతడే నిత్యం పరీక్షించాడు కాబట్టి, అతడిని 'పరీక్షిత్తు' అన్నారు. ఆ బాలుడు క్రమేపీ పెరిగి పెద్దవాడై, అన్నిటా పూర్ణుడయ్యాడు.

తదనంతరం, ధర్మరాజు బంధువులను కౌరవ-పాండవ యుద్ధంలో చంపినందుకు దోష పరిహారంగా అశ్వమేధయాగం చేయాలనుకున్నాడు. యజ్ఞానికి అన్నీ సమకూర్చుకుని శ్రీకృష్ణుడిని ఆహ్వానించాడు. ఆయన్ను ఉద్దేశించి మూడు యజ్ఞాలు చేశాడు. ఆ తరువాత అర్జునుడితో కలసి ద్వారకకు వెళ్ళిపోయాడు కృష్ణుడు. కొంతకాలానికి విదురుడు మైత్రేయ ముని దగ్గర పరమార్థ జ్ఞానానికి సంబంధించిన విషయాలను తెలుసుకుని హస్తినాపురానికి వచ్చాడు. లోకంలోని వార్తలు ఏమిటని ఆయన్ను ధర్మరాజు అడిగాడు. అప్పుడాయన మేలు కలిగించే లోకంలోని సమస్త విషయాలను విశదంగా చెప్పాడు. కీడు వార్తలు ఏవీ చెప్పలేదు.
ధర్మరాజు రాజ్యభారాన్ని వహించి తన తమ్ములు, తానూ, మనుమడిని ముద్దు చేస్తూ, చాల కాలం మహావైభవంగా పాలన చేశాడు.
కొంతకాలానికి, ఒకనాడు, విదురుడు ధృతరాష్ట్రుడికి విరక్తి మార్గాన్ని ఉపదేశించాడు. అప్పుడాయన జ్ఞాన మార్గంలో హిమవత్పర్వతం దిశగా గాంధారి సమేతంగా వెళ్లాడు. విదురుడు కూడా వారితో వెళ్లాడు. ఆ మర్నాడు ఈ విషయం తెలియని ధర్మరాజు వారెక్కడికి పోయారని సంజయుడిని అడిగాడు. అలా ఇద్దరూ ఎటూ పాలుపోక దుఃఖిస్తున్న సమయంలో నారదుడు వచ్చాడు. ఆయన్ను వీరి గురించి అడిగాడు ధర్మరాజు. జవాబుగా నారదుడు:
'కాలాన్ని దాటడం ఎవరికీ శక్యం కాదు. చింత అక్కర లేదు. ధృతరాష్ట్రుడు గాంధారీ, విదురులతో హిమవత్పర్వత దక్షిణ భాగంలో ఉన్న ఒక మునివనానికి వెళ్లారు. అక్కడ సప్త మహర్షులకు సంతోషం కలిగించడానికి ఏడు ప్రవాహాలుగా ప్రవహిస్తున్న ఆకాశగంగ పుణ్య తీర్థంలో విష్ణువు గూర్చి ప్రార్థన చేస్తున్నాడు. నేటికి ఐదవ నాడు శరీర త్యాగం చేయబోతున్నాడు. ఆ తరువాత గాంధారి కూడా అగ్నిలో పడి భస్మమైపోతుంది. అది చూసిన విదురుడు చింతించి, తీర్థయాత్రలకు పోతాడు' అని విదుర, గాంధారీల వృత్తాంతాన్ని ధర్మరాజుకు చెప్పి, నారదుడు స్వర్గానికి వెళ్లిపోయాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# నేను మరువలేదు



ఆ వర్ష ఋతువు చిలికించే వానజల్లులు
పూలతోటలు వెదజల్లుతున్న సుగంధాలు
ఒకసారి మనసు క్రొత్త పెళ్లికూతురులా
మారిపోతోంది
ఒకసారి మనసు క్రొత్త పెళ్లికొడులా సందడి
చేస్తోంది
ఒకసారి ఆకాశంలా మారి దూదిపింజెలా
తేలిపోతోంది
ఒకసారి పవనంలా మారి చక్కర్లు కొడుతోంది
నేను మనసును మందిరంలా మారుస్తాను
నీవు పూజగా మారిపో
మందిరానికి పూజకు ఉన్న అనుబంధం
నేను ఎపుడు మరువలేదు
ఈ సంభాషణలు ఎపుడు ఆగిపోకూడదు
ఈ రాత్రులు ఎపుడు కరిగిపోకూడదు
ఒక జీవితకాలపు జ్ఞాపకాలు పోగుచేసుకుందాం
జీవితపు చివరి మజిలీలో గుర్తుచేసుకుందాం
నీవు పున్నమి చంద్రునిలాగ మారిపో
నేను వెన్నెల రేయిలా మారిపోతాను
చంద్రునికి రాతిరికి ఉన్న అనుబంధం
నేను ఎపుడు మరువలేదు

ఆ సాంప్రదాయాలు
ఆ బంధాలు
ఆ అనుబంధాలు
ఆ అనురాగాలు
ఆ ఆప్యాయతలు
నేను ఎపుడు మరువలేదు
కాలం అనే ప్రవాహంలో
వయసు వేగంగా చేజారిపోతోంది
రెండు క్షణాలు జీవిద్దాం
అవే మనకు చివరకు మిగిలేది
నేను శ్వాసగా మారిపోతాను
నీవు జీవితంగా మారిపో
జీవితానికి శ్వాసకు ఉన్న అనుబంధం
నేను ఎపుడు మరువలేదు

**అరుణ డేనియల్**
**9000606889**

# ఒదులుకోకు



నీకోసం ఎదురుచూసే
హృదయాని
ఒదులుకోకు
నీబాధను భరించే
స్నేహాన్ని ఒదులుకోకు
నీవు నమ్మిన
నమ్మకానికి ఎప్పటికీ
దూరం కాకు
నీధైర్యం
నీకు దారి దీపం
కావాలి

నీకు సాయం చేసిన
వ్యక్తులను సంస్థలను
మరిచిపోకుజి
నీ ఉన్నతికై త్యాగాలు చేసిన
తల్లి తండ్రులను
మరువకు

కుటుంబ పెద్దల
సలహాలు పాటించు
నీకు విద్యాబుద్ధులు
చెప్పి నీలో ప్రతిభను
గుర్తించి నిన్ను తీర్చి
దిద్దిన గురువులను
మరువకు
నీ చిన్న నాటి
స్నేహితులను
ఒదులుకోకు
నిన్ను తక్కువ
చేసి మాట్లాడినపుడు
మౌనంగా ఉండటం
నేర్చుకో

తిట్టినపుడు కోపాన్ని
ప్రదర్శించకు
పొగిడినప్పుడు
గర్వపడకు

సహనం నీస్థాయిని
పెంచుతుంది
జీవితంలో వాస్తవం
ఉండాలి
వాస్తవాన్ని
అంగీకరించలేని
అహం ఒక నయం
కాని రోగం.
ఊహలు ఆశలు
కలలు కనటానికి
ఇంపుగా ఉంటాయి
సాధించాలంటే సాధనచేయాలి

తోటి వారిని ప్రేమించడం
వారికి సాయపడటం
నిన్ను ఉత్తమ స్థితికి
చేర్చుతాయి ఉన్నతునిగా
నిలుపుతాయి
మంచి మిత్రున్ని
వదులు కోకు
దారం తెగి హారంలోని
ముత్యం పడిపోతే
వదిలివేయం కదా
తిరిగి కూర్చుదాం
మంచి మిత్రుడు
ముత్యం కన్న ఎక్కువ
సెల్ ఫోన్ ఛార్జింగ్
అయిపోతే
దాన్ని పడేయలేం
తిరిగి ఛార్జింగ్
పెట్టుకొనిజిల
వాడుతాం
మనుష్యులకు
ఇదే వర్తిస్తుంది
బాధలోనే

ఒత్తిడితోనే
ఉంటే మీరు
ఇంకా దేనికి
పనికి రారని
అనుకోకండి
కాస్త విశ్రాంతి
తీసుకొని
మనసు కుదుట
పడ్డాక నూతన
ఉతేజంతో మళ్ళీ
పోరాటం
ప్రారంభించండి
ఓపిక పట్టే వారు

ఎప్పుడూ
ఓడిపోరు
గెలుపు అనేది
నీడ లాంటిది
దాన్ని పట్టుకోవాలని
చూడకు
నీదారిలోజి
నీవు సాగిపో
దానంతట అదే
నీ వెంట వస్తుంది

నీ అడుగులు
వెలుగు వైపు
పడితేనే నీడ
వుంటుంది
నీ పట్టుదల ప్రతిభ
నిన్ను ప్రగతి వైపు
నడిపిస్తాయిజి


పాజిటివ్ దృక్పథాన్ని
పెంచుకో
ప్రగతి శీల సమాజాన్ని
నిర్మించు

**నేదునూరి కనకయ్య**
**9440245771**

# చక్కని కథా సంపుటి 'పిల్లల జాబిలి'

**పుస్తకాలతోటలో -(8)**
**డా: అమ్మిన@7729883223.**


చిత్ర, బాల కథా రచయిత, వడ్డేపల్లి వెంకటేశ్ సవ్యసాచి, చక్కని వంగ్య చిత్రాలతో పాటు ఎంచక్కని కథలు రాయడంలో సిద్ధహస్తుడు, తెలుగు బాలసాహిత్యానికి దీపస్తంబం అయిన పంచతంత్రం ప్రభావంతో కథారచయిత అయిన వెంకటేశ్ తాను చిన్నారుల కోసం వ్రాసిన కథల్లో 33 కథలు ఎంపిక చేసుకుని "పిల్లల జాబిలి" అనే పేరుతో చక్కని కథా సంపుటి ప్రచురించారు.
దీనిలోనే అధిక కథలు జంతువులు పక్షులు, పాత్రలుగా ఉన్నాయి పాత్రలు ఏమైనా అవి చెప్పే నీతులు సందేశాలు అన్ని భావి సమాజ వారసులైన పిల్లల కోసమే..!
హర్షిత్ – హరిణి అనే అన్నా చెల్లెళ్లకు మొక్కల పెంపకం పై గల ఇష్టం గురించి ఎంతో చక్కగా చెప్పారు రచయిత,
ఆ పిల్లలు తమ ఇంట్లోని చెట్లను నరకకుండా ఎలా కాపాడుకున్నారో కథ చదివి తెలుసుకోవాల్సిందే!! ఈ చక్కని యుక్తి కథ "హరితవనం"



మొదలు, కొండయ్య ప్రయాణం వరకు సాగిన ఈచిన్నారుల కథల ప్రయా ణంలో ప్రతికథ ఒక విభిన్న కోణంలో చెప్పబడి ఆసక్తిగా సాగాయి.
అడవిలోని జంతువుల్లో కొన్నిటిని మనం క్రూర మృగాలుగా భావించి అవి మనకు హాని చేస్తాయనే భయంతో వాటిని అంతం చేసే ప్రయత్నాలు చేస్తాం, కానీ అవి వాస్తవానికి మనుషులకు హాని చేయ వు దానికి కారణం ఎవరు? సవివరంగా తెలిపిన మంచి కథ "కొండయ్య ప్రయాణం"
తల్లి మనసు గొప్పతనం చాటి విభిన్నమైన ముగింపుతో కూడిన చక్కని సందేశం పంచిన మంచి కథ "రెక్కల గొడుగు", పిచ్చుకలకు హాని తలపెట్టే జాతికి చెందిన "గద్ద"ను ఒకానొక ప్రత్యేక ఆపద సమయంలో పిచ్చుక పిల్లలను కాపాడి మనోధైర్యం పెంచిన సాహస హృదయజీవిగా రచయిత చిత్రించటం అభినందనీయం. సాధారణ విషయాన్ని అసాధారణంగా చెప్పే ఉత్తమ కథకుని లక్షణాలు ఈ కథల ద్వారా వడ్డేపల్లి వెంకటేశ్ లో అగుపిస్తున్నాయి,
మనోవేదన మనిషిని ఎంతగా కృంగదీస్తుందో చెబుతూ ప్రతి చిన్న కష్టానికి చింతించటం అనవసరం అనే అద్భుతమైన సందేశాన్ని ఆబాలగోపాలానికి పంచింది "రాజు గారి మీసం కథ",
అహంకారం ఏనాటికైనా అనర్థమే అనే మంచి నీతిని పంచిన చక్కని కథ "చెట్టు చెప్పిన పాఠం" పిల్లల కథలు అంటేనే యుక్తి ప్రధాన కథలు, అందుకు సరితూగే కథలు ఈ సంపుటిలో ఎక్కువగానే ఉన్నాయి. అందులో రాజుగారు ఉంగరం, ఏనుగుల శక్తి తేనెటీగల యుక్తి, మొదలైనవి.
ప్రతి సమస్యకు ఒక కారణం ఉంటుంది కారణం తెలుసుకొని పరిష్కరిస్తే సమస్య తీరుతుంది తప్ప అనవసరంగా ఆందోళన చెంది మూడత్వంతో వ్యవహరించటం ఎంత మాత్రం తగదు, అనే మంచి నీతి చెప్పబడ్డ కథ "నది మునిగింది" ఇలా కథా వస్తువుల్లోనే కాక పేర్లలో కూడా వినూత్నం పాటించి ఆసక్తిని పెంచి అందించిన ఈ కథలు అన్నీ అపురూపం, అద్భుతం, అనడంలో అతిశయం ఎంత మాత్రం లేదు.
**పుస్తకంపేరు:-పిల్లల జాబిల్లి (చిన్నారుల కథలు), రచన: వడ్డేపల్లి వెంకటేశ్ ,పేజీలు: 80, వెల:150 రూ/- ప్రతులకు: రచయిత సెల్:- 99895 96554.**

# మహా ప్రస్థానం @75

**"నేనొక దుర్గం!నాదొక స్వర్గం!**
**అనర్గళం, అనితరసాధ్యం నా మార్గంబీ"**
"1930 దాకా తెలుగు సాహిత్యం నన్ను నడిపిం చింది.ఆ తర్వాత నుంచీ దాన్ని నేను నడిపిస్తు న్నాను. తెలుగు సాహిత్యానికి సంబంధించినంత వరకు ఈ శతాబ్దం నాది"అంటూ తన అక్షర ప్రభావ ప్రస్థానపు ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు శ్రీ శ్రీ.ప్రపంచం ఆర్థికమాంద్యంతో తల్లడిల్లి ఆకలితో



**ప్రపంచమొక పద్మవ్యూహం!/ కవిత్వమొక తీరని దాహం!"**
ప్రపంచ వ్యాప్తంగా వచన కవిత్వం ఎలా రాయా లనే దానికి విభిన్న అభిప్రాయాలు వున్నా ...ఇలానే రాయాలనే నిబంధన ఏమీలేదు.గురజాడ అడుగు జాడలతో ఆరంభమైన సామాన్యుని భాషలోనే కవిత్వం శ్రీ శ్రీ తో

అలుమటిస్తున్న 1930-1940 మధ్య కాలంలో సామాన్యుల వ్యథలను నవీనత్వంతో వ్యక్త పరుస్తూ, సామాజిక వాస్తవికతకు దర్పణం పట్టేలా రాసిన శ్రీ శ్రీ మహాప్రస్థానం గేయాలు 1950 లో పుస్తకరూపంలో ధరించింది.ఆ పుస్తక ప్రభ, అందులోని కవిత్వపు శోభ 75 వసంతాలైన ఇంకా నేటి ఆధునిక ప్రపంచానికి రిలవెంట్ గానే వుంది.నేటికీ శ్రీ శ్రీ పేరు మీద ఎన్నో సామాజిక, సాహిత్య స్వచ్ఛంద సంస్థలు నవసమాజ నిర్మాణం కోసం అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తూనే వుండటమే అందుకు తార్కాణం.మహాప్రస్థానం లోని గేయాలు నేటి కృత్రిమ మేధతో కూడిన ఇంగ్లీష్ మీడియం బోధన యుగంలో కూడా నేటి యువతరం నాలుకలపై అద్భుతంగా పలుకు తున్నాయి. కవిత్వం రాస్తున్న ప్రారంభ దశలో ఏ కవినైనా..నువ్వేమన్నా శ్రీ శ్రీ అనుకుంటున్నావా అని ఎవరైనా అంటే ముసి ముసి నవ్వులు చిందిస్తూ పొంగిపోని వారు ఎవరుంటారు చెప్పండి ఇప్పటికీ..!... ఎప్పటికీ..! అలాంటి మహా ప్రవాహం కోసం పదండి ముందుకు మహాప్రస్థానం గేయాలను ఓసారి స్మరించుకుందాం..!
**"కళ్ళంటూ ఉంటే చూసి,/వాక్కుంటే వ్రాసీ!**

విశ్వవ్యాప్తమైంది. పాండిత్యంతో సంబంధం లేకుండా సామాజిక సమస్యలపై స్పందించే ప్రతి సగటు మనిషికి కవిత్వం రాసే ప్రేరణ లభించింది.
**"ఇక్కడ నిలబడి నిన్ను / ఇవాళ ఆవాహనం చేస్తున్నాను!/ అందుకో ఈ చాచిన హస్తం!/ఆవేశించు నాలో!/ ఇలా చూడు నీకోసం ఇదే నా మహాప్రస్థానం!"**అంటూ శ్రీశ్రీ తన మిత్రుడు కొంపెల్ల జనార్ధన్ రావుపై రాసిన" తల వంచుకు వెళిపోయావా, నేస్తం!"అంకితం గేయం తో మనల్ని అడుగులు వేయిస్తుంది..మహా ప్రస్థానం!
నేటి స్వతంత్ర్య భారతావనిలో కూడా స్వతంత్ర్యం రాకముందే రాసిన మహాప్రస్థానం గేయాలు సమాజంలో సజీవమై ఇంకా అక్కడక్కడా అప్పుడప్పుడు కనిపిస్తూనే వున్నాయి.కన్నీటి సాక్షిగా కదిలిస్తూనే వున్నాయి.పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వివక్షత, దౌర్జన్యం, అసమానతలు వంటి ప్రాపంచిక సమస్యలు మనకు నాగరిక ప్రజాస్వామ్య లౌకిక సమాజంలో కూడా తారస పడుతూనే వున్నాయి.
**'ఒక వ్యక్తిని మరొక్క వ్యక్తీ,/ఒక జాతిని వేరొక జాతీ, పీడించే సాంఘిక ధర్మం / ఇంకానా?ఇకపై సాగదు**


**'/ "కూటి కోసం, కూలీ కోసం / పట్టణంలో బ్రతుకుదామని / తల్లిమాటలు చెవిని పెట్టక / బయలుదేరిన బాటసారికి,....../ ఎంత కష్టం..!"**
**" ఆ అవ్వే మరణిస్తే ఆ పాపం ఎవ్వరి"దని వెర్రి గాలి ప్రశ్నిస్తూ వెళ్ళిపోయింది!**
**'అంతేలే,పేదల గుండెలు!/ అశ్రువులే నిండిన కుండలు!/ శ్మశానమున శశికాంతులలో/ చలి బారిన వెలి రాబండలు!'/ విశ్వంతరాళంలో మన స్థాయి ఎంత?** అంటూ అంతరిక్ష సరిహద్దులను దాటి ఆలోచిస్తున్న నేటి ఆధునిక మానవుని గురించి...
**"ఆలోచనలు పోయేవాడా!/ అనునిత్యం అన్వేషించే వాడా!/ చెట్టూ,చెరువూ, గట్టూ,పుట్టా/ ఆకసంలో, సముద్రంలో / అన్వేషించే వాడా!** అని ఆనాడే మన భవిష్యత్తును రాసారు.
**"పొలాల నన్నీ,హలాల దున్నీ,/ ఇలా తలంలో హేమం పిండగ -/ జగానికంతా సౌఖ్యం నిండగ - / నాలో కదలే నవ్య కవిత్వం / కార్మికలోకపు కల్యా ణానికి,/ శ్రామికలోకపు సౌభాగ్యానికి / సమర్పణంగా,సమర్చనంగా -**"అంటూ సాగిన శ్రీ శ్రీ ప్రతిజ్ఞ నేటి శ్రామిక, కార్మిక,కర్షక లోకానికి నిలువెత్తు నిదర్శనం.
**"మాకు గోడలు లేవు/ గోడలను పగులగొట్టడమే మా పని./ అలజడి మా జీవితం / ఆందోళన మా ఊపిరి./ తిరుగుబాటు మా వేదాంతం."**అంటూ తన ధిక్కార స్వరాన్ని శాస్త్రీయ సాహిత్య ప్రపంచం వైపు విప్లవ కాంతులతో మళ్ళించాడు.
గెలుపోటములను పట్టించుకోకుండా ప్రయత్నాలు ఆపకుండా జీవన గమనం వుండాలని సమాజం ఎప్పుడూ సాపేక్షమే అని **"నిప్పులు చిమ్ముకుంటూ నింగికి నే నెగిరిపోతే/ నిబిడాశ్చర్యంతో వీరు/ నెత్తురు క్రక్కుకుంటూ / నేలకు నే రాలిపోతే,/ నిర్దాక్షిణ్యంగా వీరె.."**అంటూ వివరించారు.
**"నే నేదో విరచిస్తానని,/ నా రచనలలో లోకం ప్రతిఫలించి/ నా తపస్సు ఫలించి,/ నా గీతం గుండెలలో ఘూర్ణిల్లగ/ నా జాతి జనులు పాడుకునే మంత్రంగా మ్రోగించాలని,..."**నేటికీ ప్రపంచ భాషలలో ఎక్కడా కూడా 'కవితా!ఓ కవితా!' వంటి అద్భుతమైన కవిత్వం రాలేదని మహాకవులు సైతం శ్రీ శ్రీ ని అభినందించారు. బహుశా నోబెల్ బహుమతి స్థాయి సాహిత్యం ఇది.
**"మెరుపు మెరిస్తే,/ వాన కురిస్తే,/ ఆకసమున హరివిల్లు విరిస్తే/ అవి మీకె అని ఆనందించే కూనల్లారా!"** అంటూ రాసిన శైశవ గీతి పిల్లలకు ఇవ్వాల్సిన స్వేచ్ఛ ప్రపంచపు విలువను తెలియ జేస్తుంది.ఒత్తిడి లేని విద్యను పిల్లలకు సూచిస్తుంది. ఇక చివరగా **ఈ లోకం మీదేనండి!ఈ రాజ్యం మీరే లండి!** అంటూ జగన్నాథుని రథచక్రాలు మనల్ని ముందుకు తీసుకెళ్తాయి.ప్రఖ్యాత సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ కు జాతీయ పురస్కారం అందించిన ఠాగూర్ సినిమాలోని పాట పల్లవిలో కూడా **"నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!"**అంటూ శ్రీ శ్రీ మహాప్రస్థానం మనకు కనిపిస్తుంది.భీమ్లా నాయక్ సినిమా షూటింగ్ సందర్భంలో నేటి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ లు శ్రీ శ్రీ చేతి రాతతో కూడిన మహాప్రస్థానం సంచికను ఆవిష్కరించారు.మహాప్రస్థానం లాంటి కొన్ని పుస్తకాలు కొన్ని శతాబ్దాల పాటు కాలాన్ని నడిపిస్తూ భవిష్యత్తు తరాలకు మార్గదర్శనం చేస్తుంటాయి. మానవత్వపు రహదారిపై మనల్ని నడిపిస్తుంటాయి. ఏదేమైనా ఈ శతాబ్దపు సాహితీ ప్రయాణం లో శ్రీ శ్రీ మహాప్రస్థానం ఓ ధృవతార అనడంలో అతిశయోక్తి ఏమీలేదు."శ్రీ శ్రీ పుస్తకం కొని తీరికగా చదవండి,పద్యం పదిసార్లు చదవండి.ఏమి అర్థం కాలేదా-ఏ యువకుడికో,భిక్షుకుడిగో, death-bed presentగా పంపండి. పారెయ్య కండి. అంతకన్నా దాచుకోకండి. తెలుగు కవి త్వాన్ని ఖండించి, దీవించి,ఊగించి,శాసించి, రక్షించే అపూర్వ శక్తి మీ చేతులో పుస్తకం,pass it on అంటూ చెలం దాదాపు 85 సంవత్సరాల క్రిందటే చెప్పారు..!

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

# వ్యంగ్య రచనలలో గొప్ప కళాఖండం - గలివర్.. సాహస సాగర ప్రయాణాలు

**స్వేచ్ఛానువాదం: కాళ్ళకూరి శేషమ్మ**

ఆంగ్ల భాషలో వ్యంగ్య ధోరణిలో రచనలు చేసిన కొద్దిమంది రచయితలలో "జొనాథన్ స్విఫ్ట్" ప్రసిద్ధిగాంచిన మహనీయుడు. వీరి రచన "గలివర్ ట్రావెల్స్". ప్రపంచంలో ఇప్పటివరకు ప్రచురించిన నవలల్లో మొదటి వంద ఉత్తమ నవలల్లో ఒకటిగా ప్రశంసించబడినది. ఈ నవలను తెలుగు పాఠకులకు అందించడానికి విశేషమైన కృషి చేసిన రచయిత్రి శ్రీమతి 'కాళ్లకూరి శేషమ్మ' గారు. వీరు షేక్స్పియర్ యొక్క ప్రసిద్ధ నాటకాలలో కొన్నింటిని అనువదించి ఒక సంపుటిగా ఇంతకుముందు వెలువరించారు. ఆ పుస్తకం బహుళ పాఠకాదరణకు లోనయ్యింది.
వ్యంగ్యం ప్రధాన ఆకర్షణగా నిలిచిన 'గలివర్ ట్రావెల్స్' 300 ఏళ్ల క్రితమే రాసినా, ప్రస్తుత కాలంలోని పరిస్థితులు, మానవ స్వభావం, సామాజిక పరిణామాలను ఆ రోజుల్లో నే ఊహించటం పాఠకులను అబ్బురపరుస్తుంది. శ్రీమతి కాళ్ళకూరి శేషమ్మ గారి స్వేచ్ఛానువాదం వయసుతో సంబంధం లేకుండా, ప్రతి ఒక్కరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో, చదివించుకుపోగలుగుతుంది. ఈ నవల లో గలివర్ అనే వైద్యుడు ఓడ మీద సముద్రమార్గాన చేసిన సాహస కృత్యాల గురించి రచించబడింది. ఈ పుస్తకంలో నాలుగు భాగాలు ఉన్నాయి. వాటిలో మొదటిది గలివర్ ది లిల్లీపుట్ (మరుగుజ్జు). ఇందులో ప్రస్తావించిన అంశాలు కేవలం



ఆరంగుళాలు గల లిల్లీపుట్లు గణిత శాస్త్ర కోవిదులు, తెలివైన వారు, పొదుపరులు, ఆర్థిక శాస్త్ర నిపుణులు. వారి బాల్యం తల్లిదండ్రుల మధ్య కాక పాఠశాలల్లో గడపటం ప్రస్తుత కార్పొరేట్ స్కూల్స్, హాస్టల్స్ లను గుర్తు చేస్తున్నది. వీరి రాజ్యంలో రాజకీయ వర్గాల మధ్య విభేదాలను వ్యంగ్యంగా పరోక్షంగా ప్రస్తావించాడు. ఈ రాజ్యంలో కృతజ్ఞత నేరం. కానీ రాజులకు ఒక నీతి, సామాన్యులకు వేరొక నీతి ఈ విషయాన్ని జొనాథన్ సున్నితంగా చెప్పాడు. రెండవది గలివర్ ది జెయింట్ (మహాకాయుడు). ఇందులో ప్రస్తావించిన అంశాలు చూసినట్లయితే బాబ్డింగ్ నాగ్ లో మనుషులు భారీ కాయులు. బాబ్డింగ్ నాగ్ ను పరోక్షంగా అమెరికాగా భావించి, పర్యటనలో ఎక్కువ అంశాలు కథనంలో నడిపించాడు. ప్రజల వినోదం కోసం ప్రదర్శనలు కూడా చేయాల్సి రావడం , మనిషిలో పెరుగుతున్న వాణిజ్య ధోరణి, శాసనసభలోని సభ్యుల ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడం ఆనాడే తన రచనల్లో చూపించాడు. ఈ రెండు భాగాలు విశ్వవ్యాప్తంగా పిల్లల సాహిత్యంగా ప్రజాధరణ పొందాయి.
మూడవ భాగంలో విజ్ఞాన శాస్త్రము మానవాళికి మంచి కన్నా, తెచ్చిన చేటు గురించి విమర్శించాడు. పరిశోధనలు వెర్రి తలలు వేయడం, విద్య నేర్పే ఆచార్యుల విన్యాసాలు ఆశ్చర్యపరుస్తాయి. నాలుగవ భాగంలో వివాహం, కుటుంబ వ్యవస్థ, జనాభా నియంత్రణ, మరణాన్ని జీవన క్రమంలో తుది దశగా స్వీకరించి, సంతాపం వదిలిపెట్టి, అంత్యక్రియలు జరుపుట. అలాగే అధికార దాహం మానవాళికి ప్రమాదకరం. హింస వలన హింసే పెరుగుతుందని ఎంతో ముందు చూపుతో జొనాథన్ హెచ్చరించాడు. స్వార్థంతో రాను రాను మనిషి ఔన్నత్యాన్ని తగ్గించుకుంటున్నాడన్న సందేహము కలుగక మానదు. గలివర్ ట్రావెల్స్ లోని మూడు, నాలుగు భాగాలు పాఠకులు మళ్లీమళ్లీ చదివి, ఆలోచించి మంచి పౌరులుగా మారాలని జొనాథన్ ఆకాంక్ష. "సంఘం బాగుపడాలనే కాంక్షకు తగిన జవాబులు ఈ పుస్తకంలో దొరకడం ఆనందదాయకం. ఈ కోణంలో ఈ పుస్తకానికి స్వేచ్ఛానువాదం అందించానంటారు" రచయిత్రి శేషమ్మ గారు. ఇతర భాషలలోని క్లాసిక్స్ ను తెలుగు పాఠకులకు అందించడం కష్టమైన పని మరియు అభినందించదగినది. అద్భుతమైన కాల్పనిక కథ గలివర్ ట్రావెల్స్ అందరూ చదవదగినది.
పుస్తకం వెల: 150/-, కాపీలు దొరుకు చోటు:స్మృతి పబ్లికేషన్స్, 1-9-23, శ్రీరామ్ నగర్ కాకినాడ, : 9885401882.

**లేదాళ్ళ జయ, 8790182908,**

# 29న లోపలి వాన

## కవితా సంపుటి ఆవిష్కరణ

యువకవి కుడికాల వంశీధర్ రచించిన "లోపలి వాన" కవితా సంపుటి ఆవిష్కరణ సభ 29 సెప్టెంబర్ 2024 ఆదివారం ఉదయం 10 గంటలకు రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్‌లో జరుగుతుంది. ముఖ్య అతిథి డా. ఎన్. గోపి ఆవిష్కరిస్తారు. ఆచార్య సూర్యా ధనుంజయ్ అధ్యక్షత వహిస్తారు. ద
డా. ఎస్. రఘు విశిష్ట అతిథిగా పాల్గొంటారు. డా. గిన్నారపు ఆది నారాయణ గ్రంథ సమాలోచన చేస్తారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధినేత మద్దాళి రఘురాం ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుంది.
అందరూ ఆహ్వానితులే అని మద్దాళి రఘురాం – కుడికాల వంశీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
23 సెప్టెంబర్ 2024


# శ్రీవారి లడ్డూ వివాదంపై సుప్రీంలో పిటిషన్

ఢిల్లీ: తిరుపతి లడ్డూ వివాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ వివాదం పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఏపీలో అధికార, విపక్షాల మధ్య విమర్శలు ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ఇప్పటికే కేంద్ర ఆరోగ్య శాఖ నివేదిక కోరింది. కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కూడా దీనిపై స్పందించారు. చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తిరుపతి లడ్డూల్లో జంతువుల కొవ్వు వినియోగిస్తున్నారనే ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. భక్తులకు నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వుతో తయారుచేసిన లడ్డూ ప్రసాదాన్ని అందించారని హిందూ సేన అధ్యక్షుడు సుర్జిత్ సింగ్ యాదవ్ పిటిషన్ దాఖలు చేశారు. హిందూ మతాన్ని అపహాస్యం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నాడు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో "లడ్డూ ప్రసాదం" తయారీలో జంతువుల కొవ్వును ఉపయోగించారనే ఆరోపణ హిందూ సమాజం యొక్క మనస్సాక్షిని కదిలించిందని,భ్యుల మతపరమైన భావాలు, మనోభావాలను ఆగ్రహానికి గురి చేసిందని పిటిషన్ పేర్కొంది. ఈ కేసు ప్రజల ప్రయోజనాలతో ముడిపడి ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీపై టీటీడీ దేవస్థానం అధికారులతో తన నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. లడ్డూ కల్తీకి సంబంధించి ఈవో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై చర్చించారు. శ్రీవారి ఆలయ సంప్రోక్షణపై పలు సూచనలను సీఎం దృష్టికి ఈవో తీసుకెళ్లారు.



## భారత్-అమెరికా మధ్య
# కీలక ఒప్పందాలు

● అత్యాధునిక కిల్లర్ డ్రోన్లు భారత్‌కు ఇవ్వడానికి అంగీకారం ● జెట్ ఇంజిన్లు, మందుగుండు సామగ్రి, ఆయుధాల తయారీపై రోడ్ మ్యాప్ ● రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజనీరింగ్, భద్రతకు మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తి
● 297 పురాతన వస్తువులను ఇండియాకు తిరిగి ఇచ్చిన అమెరికా
● క్వాడ్ సమ్మిట్‌లో ప్రధాని మోడీపై ప్రపంచ నేతల ప్రశంసలు




వాషింగ్టన్: ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రధాని హోదాలో మోడీ తొమ్మిదో సారి అమెరికాలో పర్యటిస్తున్నారు. మూడు రోజుల అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ న్యూయార్క్లో 'మోడీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమంలో పాల్గొన్నారు. నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదికగా నిలిచింది. అంతకు ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతులతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. భారత్ నుంచి అపురూపమైన బహుమతులను బైడెన్ దంపతులకు బహుకరించారు. కానుంది మరోవైపు భారత్ %-% అమెరికా మధ్య రక్షణ, వాణిజ్య బంధం బలపడుతోంది. ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కిల్లర్ డ్రోన్లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. ఈ ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు జో బిడెన్ ఖరారు చేశారు. భారతదేశం అమెరికా నుండి 31 ఎంక్యూ-9బీ (16 స్కై గార్డియన్, 15 సీ గార్డియన్) రిమోట్గా పైలట్ చేసే విమాన డ్రోన్లను కొనుగోలు చేయబోతోంది. ఈ డ్రోన్ల ధర దాదాపు 3 బిలియన్ డాలర్లు.

గత ఏడాది జూన్లో, రక్షణ మంత్రిత్వ శాఖ అమెరికా నుండి గాలి నుండి ఉపరితల క్షిపణులు, లేజర్-గైడెడ్ బాంబులతో కూడిన ఎంక్యూ-9బీ స్కై గార్డియన్, సీ గార్డియన్ సాయుధ డ్రోన్లను కొనుగోలు చేయడానికి ఆమోదించింది. భారత్-అమెరికా డిఫెన్స్ ఇండస్ట్రియల్ కోఆపరేషన్ రోడ్మ్యాప్ను మోడీ, బిడెన్ ప్రశంసించారు. ఈ రోడ్మ్యాప్ కింద, భారీ పరికరాలు, జెట్ ఇంజిన్లు, మందుగుండు సామగ్రి, గ్రౌండ్ మొబిలిటీ సిస్టమ్ల వంటి ఆయుధాల తయారీని చేర్చారు. ఈ ముఖ్యమైన సహకారంలో, లిక్విడ్ రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజనీరింగ్, సముద్ర భద్రతను పెంపొందించడానికి మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తికి కూడా ప్రాధాన్యత ఇవ్వనుంది. క్వాడ్ కాన్ఫరెన్స్ అనంతరం ఇరువురు నేతలూ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని చాలా పటిష్టంగా అభివర్ణించారు. పరస్పర ఆసక్తి ఉన్న రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకునేందుకు ఇరువురు నేతలు చర్చించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సహా ప్రపంచ, ప్రాంతీయ సమస్యలపై సమావేశంలో చర్చించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇటీవల మోడీ ఉక్రెయిన్ పర్యటనపై ద్వైపాక్షిక సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో, యుఎస్-ఇండియా సిఇఒ ఫోరమ్కు కో-ఛైర్గా ఉన్న రెండు కంపెనీలు లాక్హీడ్ మార్టిన్ మరియు టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య సి-130జె సూపర్ హెర్క్యులస్ ఎయిర్క్రాఫ్ట్ టీమ్ ఒప్పందాన్ని ఇరువురు నేతలు అభినందించారు. సీ-130 సూపర్ హెర్క్యులస్ ఎయిర్క్రాఫ్ట్ను నిర్వహించే భారత నౌకాదళం, గ్లోబల్ పార్టనర్ల సంసిద్ధతకు మద్దతుగా భారతదేశంలో కొత్త మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్హాల్ సదుపాయాన్ని ఈ ఒప్పందం ఏర్పాటు చేస్తుంది. యుఎస్-ఇండియా రక్షణ, ఏరోస్పేస్ సహకారంలో ఇది ఒక ముఖ్యమైన దశ. ఇది ఇరుపక్షాల లోతైన వ్యూహాత్మక, సాంకేతిక భాగస్వామ్య సంబంధాలను ప్రతిబింబిస్తుంది.

**పురాతన వస్తువులను మోడీకి అందజేసిన జో బిడెన్:** భారతదేశం నుండి అక్రమంగా తరలించబడిన అమూల్యమైన పురాతన వారసత్వాలను అమెరికా ఇండియాకు తిరిగి ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఈ 297 పురాతన వస్తువులను ప్రధాని మోడీకి అందజేశారు. దీంతో.. 2014 నుండి భారతదేశం నుండి స్వాధీనం చేసుకున్న పురాతన వస్తువుల మొత్తం సంఖ్య 640కి పెరిగింది. ఒక్క అమెరికానే 578 వస్తువులను తిరిగి ఇచ్చింది. 2021లో అమెరికా ప్రభుత్వం 157 పురాతన వస్తువులను అందజేసింది. ఇందులో 12వ శతాబ్దానికి చెందిన అద్భుతమైన కాంస్య నటరాజ విగ్రహం కూడా ఉంది. భారత్కు చెందిన పురాతన వస్తువులు తిరిగి అప్పగిస్తున్నందుకు అమెరికా ప్రభుత్వానికి మోడీ ధన్యవాదాలు తెలిపారు. దీని వల్ల సాంస్కృతిక వస్తువులను అక్రమ రవాణా చేయడాన్ని నిరోధించవచ్చని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. అంతకుముందు.. 2023లో ప్రధాని అమెరికా పర్యటనకు వెళ్లిన కొద్ది రోజుల తర్వాత, 105 పురాతన వస్తువులు భారతదేశానికి తిరిగి వచ్చాయి. భారత్కు సంబంధించిన పురాతన వస్తువులను వివిధ దేశాల నుంచి వెనక్కి తీసుకురావడానికి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోంది. ఇందులో బ్రిటన్ నుండి 16 కళాఖండాలు, ఆస్ట్రేలియా నుండి 40 మరియు ఇతర ప్రాంతాల నుండి తిరిగి వచ్చాయి. అదే సమయంలో, 2004-2013 మధ్య ఒక కళాఖండం మాత్రమే భారతదేశానికి తిరిగి వచ్చింది. ఈ ఏడాది జులైలో ఢిల్లీలో జరిగిన 46వ ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో సాంస్కృతిక వస్తువులను తిరిగి రప్పించడంపై అమెరికా-భారత్ల మధ్య ఒప్పందం జరిగింది. భారత్ నుంచి అమెరికాకు కళాఖండాల అక్రమ రవాణాను నిరోధించడం, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం కోసం రెండు దేశాలు ఈ ఒప్పందాన్ని చేసుకున్నాయి.

**క్వాడ్ సమ్మిట్లో కీలక పరిణామం:** విల్మింగ్టన్లో జరిగిన క్వాడ్ సదస్సులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని మోడీపై ప్రపంచ నేతలు ప్రశంసలు కురిపించారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్తో పాటు ఆస్ట్రేలియా పీఎం, జపాన్ ప్రధానమంత్రి ఈ సదస్సులో పాల్గొన్నారు. ఇండో- పసిఫిక్ దేశాలు పరస్పర సహకారంతో అభివృద్ధిలో, అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని మోడీ ఆకాంక్షించారు. ఇండో- పసిఫిక్ రీజియన్లో క్యాన్సర్ టెస్టింగ్ కోసం 7.5 మిలియన్ డాలర్ల సాయం ప్రకటించారు మోడీ. ఇండో- పసిఫిక్ దేశాలు పరస్పర సహకారంతో అభివృద్ధిలో, అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని మోడీ ఆకాంక్షించారు. ఇండో- పసిఫిక్ రీజియన్లో క్యాన్సర్ టెస్టింగ్ కోసం 7.5 మిలియన్ డాలర్ల సాయాన్ని ప్రధాని మోడీ ప్రకటించారు. అయితే.. హిందూ మహాసముద్రంలో నాయకత్వ పాత్ర పోషించినందుకు ప్రధాని మోడీ, భారతదేశాన్ని క్వాడ్ లీడర్స్ అభినందించారు. జపాన్ ప్రధాని కిషిడా ప్రధాని మోదీని అభినందిస్తూ, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్ల నిర్వహణకు ఆయన చేసిన చొరవను ప్రస్తావించడంతోపాటు.. మద్దతు ప్రకటించారు. ప్రధాని మోదీ హయాంలో హిందూ మహాసముద్రంలో భారతదేశం ప్రధాన శక్తి అని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ చెప్పారు. హిందూ మహాసముద్రంలో భారతదేశం అనుభవం, నాయకత్వం నుండి అమెరికా నేర్చుకోవలసిన విషయాలు ఉన్నాయని బైడెన్ ఈ సందర్భంగా చెప్పినట్లు తెలుస్తోంది.. క్వాడ్ను ప్రపంచ శక్తిగా అభివర్ణించిన ప్రధాని మోడీ.. భాగస్వామిగా ఉండటం, సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధమని చెప్పారు. బైడెన్తో జరిగిన భేటీ తర్వాత భారత్లో సర్వైకల్ క్యాన్సర్ చికిత్స విధానంపై మాట్లాడారు ప్రధాని మోడీ. భారత్లో సర్వైకల్ క్యాన్సర్కి ట్రీట్మెంట్ విజయవంతంగా కొనసాగుతోందన్నారు మోడీ. మందులను తక్కువ ధరకు అందించేందుకు తాము ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ చికిత్స విధానాన్ని ఇతర దేశాలకు తెలియజేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. 2025లో క్వాడ్ సదస్సు నిర్వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు.






## బైడెన్ దంపతులకు మోడీ గిఫ్ట్

ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. క్వాడ్ శిఖరాగ్ర సదస్సు, ఐరాస నిర్వహించే మరో సదస్సులో పాల్గొనడంతో పాటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్తో, ఇతర దేశాధినేతలతో ఆయన ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు. దీనిలో భాగంగా అధ్యక్షుడు బైడెన్ స్వస్థలమైన డెలావర్లోని విల్మింగ్టన్కు వెళ్లారు. అక్కడ ప్రెసిడెంట్ బైడెన్తో మోదీ భేటీ అయ్యారు. అనంతరం ప్రెసిడెంట్ బిడెన్కి పురాతన వెండి రైలు మోడల్ను ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారు. ఇది హ్యాండ్ మేడ్ రైలు. పాతకాలపు మోడల్లో ఉన్న అరుదైన వెండి రైలు ఇది. దీనిని మహారాష్ట్రకు చెందిన కళాకారులు ప్రత్యేకంగా తయారు చేశారు. వెండి హస్తకళలో గొప్ప వారసత్వానికి ప్రసిద్ధి చెందిన హస్తకళాకారులు 92.5 శాతం వెండితో దీనిని తయారు చేశారు. ఈ మోడల్ భారతీయ లోహ కళాత్మకతకు ప్రతీకగా నిలిచింది. చెక్కడం, రిపౌస్సే అనే సుత్తిపని, క్లిష్టమైన ఫిలిగ్రీ వంటి సాంప్రదాయ పద్ధతుల్లో దీనిని తయారు చేశారు. ఇది భారత్- అమెరికాల మధ్య బలమైన సంబంధాలను సూచించేలా రూపొందించారు. ఈ రైలు ప్రధాన క్యారేజ్ వైపు ఢిల్లీ %-% డెలావేర్, ఇంజిన్ వైపు ఇండియన్ రైల్వేస్ అని ఇంగ్లీషు, హిందీ లిపిలో దీనిపై రాసి ఉంది. ఈ అరుదైన కళాఖండం కళాకారుల అసాధారణ నైపుణ్యాన్ని హైలెట్ చేయడమే కాకుండా ఇండియన్ రైల్వే సుదీర్ఘ చరిత్రను కూడా అద్దం పడుతుంది. ఇంతటి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన అరుదైన వెండి పురాతన ప్యాసింజర్ రైలు మోడల్ను బైడెన్కు బహుకరించారు మోడీ.

అలాగే అమెరికా ప్రథమ పౌరురాలు జిల్ బిడెన్కు కూడా మోడీ మరో అరుదైన బహుమతిని అందజేశారు. పేపియర్ మాచే బాక్స్లో పష్మీనా శాలువాలను బహుకరించారు. నాణ్యతల కలిగిన పష్మీనా శాలువా జమ్మూకాశ్మీర్లో తయారు చేయించారు. ఇక్కడి శాలువాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉంది. లడఖ్లోని చాంగ్తాంగి ప్రాంతం నుంచి ఈ శాలువాల ప్రస్థానం ప్రారంభమైంది. ఈ శాలువాలను మృదువైన ఫైబర్తో ప్రత్యేకంగా తయారు చేసిన నూలుతో తయారు చేస్తారు. ఈ నూలు తయారీ పద్ధతి కూడా భిన్నమైనది. ప్రత్యేక నైపుణ్యం కలిగిన కళాకారులు తరతరాలుగా వస్తున్న సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి చేతితో మాత్రమే నూలుగా మారుస్తారు. వివిధ మొక్కలు, ఖనిజాలతో తయారు చేసిన సహజ రంగులను మాత్రమే పష్మీనా శాలువాల తయారీలో వినియోగిస్తారు. అందుకే పష్మీనా శాలువాలను మన దేశ వారసత్వ వస్తువులుగా పరిగణిస్తారు. మన పూర్వీకుల జ్ఞాపకాలను, భావోద్వేగాలను వీటి దారాలలో నిక్షిప్తమై ఉంటాయని అందరూ భావిస్తారు.

### మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి
# అమెరికా మద్దతు



వాషింగ్టన్: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధాన్నిఆపేందుకు, మానవతా సాయం చేసేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన కొనియాడారు. అమెరికాలోని డెలావర్ రాష్ట్రం విల్మింగ్టన్ పట్టణంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీతో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఈవివరాలను బైడెన్ వెల్లడించారు. 2025 చివరికల్లా భారతీయులను ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్కు పంపించే మిషన్పై ఇస్రో, నాసాలు సంయుక్తంగా పనిచేయనున్నాయి. ఈ ప్రాజెక్టు భారత్-అమెరికా బంధం బలపడుతున్న తీరుకు నిదర్శనమని అమెరికా ప్రెసిడెంట్ చెప్పారు. పశ్చిమ బెంగాల్లోని కోల్కతాలో అధునాతన సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంటును ఇరుదేశాలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నాయని తెలిపారు. ఆ ప్లాంటుకు అవసరమైన అధునాతన టెక్నాలజీని అమెరికా సైన్యం, రక్షణశాఖలు సమకూరుస్తాయని ప్రకటించారు.

**సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంటు:** మోడీ పర్యటన సందర్భంగా కోల్కతాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంటు ఏర్పాటుపై అమెరికా - భారత్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్లాంటులో అధునాతన టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థలు, గ్రీన్ ఎనర్జీ యాప్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్ సెన్సింగ్ ఇన్ఫ్రారెడ్ చిప్స్, ఏఐ పరికరాలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సామగ్రిని అభివృద్ధి చేయనున్నారు. భారత్కు చెందిన సెమీకండక్టర్ మిషన్ నుంచి ఈ ప్లాంటుకు సహాయ సహకారాలు లభించనున్నాయి. భారత్ సెమీ, 3ఆర్డీఐ టెక్, యూఎస్ స్పేస్ ఫోర్స్ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్లాంటును నడపనున్నారు. ఈవివరాలను అమెరికా వైట్ హౌస్ వెల్లడించింది. కోల్కతాలోని సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంటులో తయారయ్యే సెన్సింగ్ చిప్స్ను నైట్ విజన్, మిస్సైల్ గైడెన్స్, స్పేస్ సెన్సర్లు, డ్రోన్లు, శాటిలైట్లు, యుద్ధ విమానాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు, డాటా సెంటర్లు, రైల్వే ఇంజిన్లు, రాడార్లు, 5జీ/6జీ టెలికాం వ్యవస్థలలో వాడనున్నారు. తొలివిడతలో ఈ ప్లాంటులో దాదాపు 50వేల యూనిట్లను ఉత్పత్తి చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 700 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

**'సరస్వతి'.. 'దుర్గ':** కోల్కతాలోని సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంటులో 'సరస్వతి' పేరుతో ఒక నాలెడ్జ్ సెంటర్ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఏటా 100 మందికి అధునాతన టెక్నాలజీలపై ట్రైనింగ్ ఇస్తారు. ఈ ప్లాంటులో 'దుర్గ' పేరుతో ప్రత్యేక డిజైన్ సెంటరును ఏర్పాటు చేస్తారు. దీనిలోనూ ఏటా 250 మందికి శిక్షణ ఇస్తారు.

# మరోసారి తడబడ్డ బైడెన్
### క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఘటన



వాషింగ్టన్: అమెరికా వేదికగా క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి తడబడ్డారు. ఇండో- పసిఫిక్ భాగస్వామ్యానికి సంబంధించి నిర్వహించిన సమావేశంలో క్వాడ్ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని అడిగారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇప్పటికే పలుమార్లు తడబడ్డారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో నిలిచిన సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడ్డారు. అనంతరం నాటో కూటమి దేశాల వార్షిక సదస్సు సమయంలో మరోసారి తడబడ్డారు. నాటో కూటమి సభ్యదేశాల ప్రతినిధులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని పరిచయం చేసే సమయంలో జెలెన్స్కీని ఆహ్వానిస్తూ.. 'అధ్యక్షుడు పుతిన్' అని సంబోధించారు. నాటో సదస్సు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. 'ఉపాధ్యక్షుడు ట్రంప్' అని పేర్కొన్నారు. దీంతో ఆయన మానసిక స్థితి సరిగా లేదంటూ సోషల్ మీడియా వేదికగా పలువురు విమర్శలు గుప్పించారు. ఈ తడబాట్ల కారణంగా 81 ఏళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని, అధ్యక్ష బరిలోంచి వైదొలగాలని సొంత పార్టీ నేతలే డిమాండ్ల చేశారు. దీంతో ఆయన అధ్యక్ష అభ్యర్థిగా వైదొలిగి.. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్కు మద్దతు పలికారు.

## శ్రీలంక అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకే



కొలంబో: శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకే (55) విజయం సాధించారు. ఆదివారం చేపట్టిన ఓట్ల లెక్కింపులో దిసనాయకే అత్యధిక మెజార్టీ సాధించి అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు. మొత్తం పోలైన ఓట్లలో 42.31 శాతం ఓట్లు అనుర కుమార సాధించినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. రెండోస్థానంలో ఉన్న విపక్షనేత సాజిత్ ప్రేమదాసకు 32.76శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే తొలి రౌండులోనే పోటీ నుంచి వైదొలిగారు. శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ వెల్లడించింది. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగ్గా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలి ప్రాధాన్యతా ఓట్లను లెక్కించినప్పటికీ... అందులో విజయానికి అవసరమైన 50 శాతానికి పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధరించేందుకు రెండో రౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఇందులో మార్క్సిస్ట్ నేత కుమార దిసనాయకే విజయం సాధించారు.

## అల్ జజీరాకు ఇజ్రాయిల్ షాక్




రమల్లా: ఖతార్కి చెందిన ప్రముఖ మీడియా సంస్థ "అల్ జజీరా"కి ఇజ్రాయిల్ షాక్ ఇచ్చింది. వెస్ట్ బ్యాంక్లోని రమల్లాలో అల్ జజీరా కార్యాలయానికి వెళ్లిన ఇజ్రాయిల్ ఆర్మీ వెంటనే వారిని ఖాళీ చేయాలని ఆదేశించింది. భారీగా ఆయుధాలు, ముసుగులు ధరించిన ఇజ్రాయిల్ సైనికులు ఆదివారం తెల్లవారుజామున మీడియా ఆఫీస్ ఉన్న భవనంలోకి వెళ్లారు. అనంతరం వెస్ట్ బ్యాంక్ బ్యూరో చీఫ్ వాలిద్ అల్ ఒమారీకి నోటీసులు అందించారు. 45 రోజుల పాటు అల్ జజీరా కార్యాలయాన్ని మూసివేయాలనే ఆర్డర్ జారీ చేసినట్లు తెలుస్తోంది. అల్ జజీరాని 45 రోజుల పాటు మూసివేయడానికి కోర్టు తీర్పు ఉందని ఇజ్రాయిల్ సైనికులు పేర్కొన్నారు. ఈ క్షణమే అన్ని కెమెరాలు తీసుకుని ఆఫీసు నుంచి బయలుదేరాలని ఇజ్రాయిల్ ఆర్మీ వార్నింగ్ ఇచ్చింది. ఈ ఏడాది మే నెలలో జెరూసలేంలో అజ్ జజీరా కార్యాలయంగా ఉపయోగించుకుంటున్న ఓ హోటల్పై ఇజ్రాయిల్ అధికారులు దాడులు చేశారు.అయితే, ఈ దాడుల్ని అల్ జజీరా ఖండించింది. ఇది మానవహక్కులు, సమాచార హక్కుని ఉల్లంఘించే చర్యగా పేర్కొంది. గాజా స్ట్రిప్లో ఇజ్రాయిల్ చర్యల్ని దాచిపెట్టే ప్రయత్నంగా అభివర్ణించింది. ఇజ్రాయిల్ చర్య అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు విరుద్ధంగా ఉందని చెప్పింది. గత నెలలో గాజాలో వైమానిక దాడిలో అల్ జజీరా జర్నలిస్ట్ ఇస్మాయిల్ అల్ ఘౌల్ని ఇజ్రాయిల్ చంపేసింది. అక్టోబర్ 07 దాడిలో ఇతను హమాస్ కార్యకర్తగా పాల్గొన్నట్లు చెప్పింది.

# పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చ ల్లేవ్

● ఉగ్రవాదాన్ని పాతి పెడతాం ● 30ఏళ్లుగా ఉగ్రవాదం వల్ల 40వేల మంది చనిపోయారు ● ఆర్టికల్ 370ని ఏ శక్తీ తిరిగి తీసుకురాలేదు ● రాజౌరీ జిల్లా నౌషేరా ఎన్నికల సభలో కేంద్రమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ: ఉగ్రవాదం అంతం అయ్యే వరకు పాకిస్థాన్తో చర్చలు ఉండవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. రద్దు అయిన 370 అధికరణాన్ని తిరిగి తీసుకువస్తామన్న ప్రతిపక్షాల ప్రకటనలపై షా తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాల వైఖరిని వ్యతిరేకించారు.అంతేకాకుండా రాళ్లు రువ్వేవాళ్లను జమ్మూకశ్మీర్లో ఎప్పటికీ విడుదల చేయబోమని అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజౌరీ జిల్లా నౌషేరాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు."ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. ఫరూక్ సాబ్, ఆర్టికల్ 370ని ఎవరూ తిరిగి తీసుకురాలేరు. ఇప్పుడు, బంకర్లు అవసరం లేదు. ఎందుకంటే ఎవరూ బుల్లెట్లు కాల్చడానికి ధైర్యం చేయలేరు. అక్కడి నుంచి బుల్లెట్ వస్తే, ఆ బుల్లెట్కు జవాబు బుల్లెట్లతో చెబుతాము. వాళ్లు షేక్ అబ్దుల్లా జెండాను తిరిగి తీసుకురావాలనుకుంటున్నారు. జమ్మూకశ్మీర్లో త్రివర్ణ పతాకం మాత్రమే రెపరెపలాడుతోంది. ఇక్కడ 30ఏళ్లుగా ఉగ్రవాదం కొనసాగింది. ఈ 30 ఏళ్లలో 3000 రోజులు కర్ఫ్యూ విధించారు, 40,000 మంది మరణించారు. ఆ రోజుల్లో మీరు ఎక్కడ ఉన్నారు ఫరూక్ సాబ్? కశ్మీర్ కాలిపోతున్నప్పుడు, ఫరూక్ సాబ్ లండన్లో హాయిగా సెలవు ఎంజాయ్ చేశారు" అని షా తీవ్రంగా విమర్శించారు.

**మేం అలా చేయం:** "కొందరు పాకిస్థాన్తో చర్చలు జరపాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ, ఉగ్రవాదం అంతమయ్యే వరకు వారితో ఎలాంటి చర్చలు జరిపేది లేదు. దేశంపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను జైలు నుంచి విడుదల చేయాలని వారు (కాంగ్రెస్ను ఉద్దేశిస్తూ) కోరుకుంటున్నారు. కానీ, మోదీ సర్కార్ అలా ఎన్నటికీ చేయదు. భారత ప్రజలపై రాళ్లు రువ్విన వారికి కారాగారం నుంచి విముక్తి కల్పించేది లేదు" అని షా మరోసారి స్పష్టం చేశారు.'వారికి రిజర్వేషన్ కల్పిస్తాం: విపక్షాలు లేవనెత్తిన రిజర్వేషన్ అంశాన్ని అమిత్ షా తన ప్రసంగంలో ప్రస్తావించారు. కాంగ్రెస్, ఎన్సీపీ, పీడీపీ కొండ ప్రాంతాల్లో నివసించే వారికి రిజర్వేషన్లను తీసేశారని, అయినా మోదీ వారికి రిజర్వేషన్ కల్పించేలా చేస్తున్నారని అన్నారు. "కొండ ప్రాంత ప్రజలకు రిజర్వేషన్ కల్పించినప్పుడు. 'మీ రిజర్వేషన్ తీసేస్తారు' అని ఫరూఖ్ సాబ్ ఇక్కడి గుర్జర్ సోదరులను రెచ్చగొట్టడం మొదలుపెట్టారు. గుజ్జర్ బకర్వాల్ రిజర్వేషన్ ఒక్క శాతం కూడా తగ్గించబోమని, కాంగ్రెస్, %చీజ,ాణూ% మీ రిజర్వేషన్ హక్కులను ఏళ్ల తరబడి హరించాయి" అని అమిత్ షా మండిపడ్డారు.

**'వారు ప్రేమ దుకాణంలో, ద్వేషం అమ్ముతారు:** జమ్మూకశ్మీర్లోని బర్నాయ్లో జరిగిన బహిరంగ సభలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, విపక్షాలపై ధ్వజమెత్తారు. విపక్షాలను ఉద్దేశించి, వారు ప్రేమ దుకాణంలో, ద్వేషం సామాన్లు అమ్మే పని చేస్తారని విమర్శించారు. "వారు(విపక్షాలను ఉద్దేశించి) రెండు కులాలు గొడవపడేలా చేస్తారు.వారు అనుకున్నది సాధించేందుకు సమాజాన్ని విభజిస్తారు. ఇవి దేశ వ్యతిరేక శక్తులు. ఎన్సీ, కాంగ్రెస్ పాకిస్థాన్ రక్షణ మంత్రి నుంచి సర్టిఫికెట్ అందుకున్నాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం పురోగతి సాధించింది. అవినీతి అంతమైంది" అని నడ్డా అన్నారు.మరోవైపు పూంఛ్లో జరిగిని ఎన్నికల సభలో మాట్లాడిన రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, పదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలపైనే అందరి దృష్టి ఉందని చెప్పారు. జమ్మూకశ్మీర్లో 58శాతానికి పైగా, లద్దాఖ్లో 82శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదైందని, ఇది జమ్మూకశ్మీర్ మారుతోంది అనేందుకు పెద్ద సూచన అని చెప్పారు.

## రాహుల్ మోడీనే కాదు..దేశాన్నే వ్యతిరేకిస్తున్నారు

● ఈ ప్రవర్తనను దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు ● కాంగ్రెస్ ఎప్పుడూ దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతోంది ● మోడీ గొప్పతనాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించాలి: అనురాగ్ ఠాకూర్



శ్రీనగర్: ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేవలం ప్రధాని మోడీని మాత్రమే కాదు.. దేశాన్ని కూడా వ్యతిరేకిస్తున్నారని బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ నిప్పులు చెరిగారు. ప్రధాని నేంద్ర మోదీ విదేశాలకు వెళ్లినప్పుడు 140 కోట్ల మంది భారతీయులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, దేశ గౌరవాన్ని పెంచేలా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తించాలని అన్నారు. రాహుల్ గాంధీ కేవలం ప్రధానిని వ్యతిరేకించడమే కాకుండా, ప్రస్తుతం భారతదేశాన్ని కూడా వ్యతిరేకించడాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ అంగీకరించరన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతోందని దుయ్యబట్టారు. రాహుల్ అమెరికాకు వెళ్లినప్పుడు భారత్కు వ్యతిరేకంగా వ్యాఖ్యానించడమే కాకుండా, భారతదేశానికి వ్యతిరేకంగా ఎజెండాను ప్రారంభించిన యూఎస్ ఎంపీతో భేటీ అయ్యారని, అందుకు ఆయన దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఠాకూర్ డిమాండ్ చేశారు.పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణకు పాకిస్థాన్ ప్రభుత్వం, జమ్మూలోని కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ప్రయత్నిస్తున్నాయని చేసిన వ్యాఖ్యలపైనా ఠాకూర్ విమర్శలు గుప్పించారు.కాగా 'కోయలిషన్ ఫర్ రీక్లెయిమింగ్ డెమోక్రసీ ఇన్ ఇండియా' అనే సంస్థ న్యూయార్క్లో మోదీకి వ్యతిరేకంగా పోస్టర్లు అంటించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అమెరికా పర్యటనను నిరసిస్తూ సెప్టెంబర్ 22న(నేడు) న్యూయార్క్లోని నాసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో ప్రజలు రావాలని ఈ సంస్థ పిలుపునిచ్చింది. దీంతో అధికార ఎన్డీఏ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు.రాహుల్ విదేశాల్లో దేశం పరువు తీసేలా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడీకి మమత రెండో లేఖ

● కేంద్రం వెంటనే నిధులు మంజూరు చేయాలి ● రాష్ట్రం అనుమతి లేకుండా నీటి విడుదల వల్లే అనేక జిల్లాలు నీట మునిగాయి ● ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు'
● రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదు: బెంగాల్ సీఎం మమత



కోల్కతా: తమ రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి రెండో లేఖ రాశారు. రాష్ట్రంలో 50లక్షల మంది ప్రజలు వరదల బారిన పడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరు చేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతి లేకుండా దామోదర్ వ్యాలీ కార్పోరేషన్ రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో అనేక జిల్లాలు నీట మునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలి లేఖపై కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ స్పందిస్తూ.. డీవీసీ రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతి దశలోనూ రాష్ట్ర అధికారులకు తగిన సమాచారం ఇచ్చామని వివరణ ఇచ్చారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ..."డీవీసీ డ్యామ్ల నుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి, సహకారంతో జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడా సంప్రదించాల్సి ఉంటుంది. అయితే.. అలా జరగలేదు. అన్ని కీలక నిర్ణయాలను కేంద్ర జల కమిషన్ ప్రతినిధులు, జలశక్తి మంత్రిత్వశాఖ, కేంద్రం ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారు" అని ఆరోపించారు.ఎటువంటి నోటీసులు లేకుండా నీటిని విడుదల చేశారని మమతా తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు.



# హైడ్రాకు తిరుగులేని అధికారాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానసపుత్రిక హైడ్రాకు సర్వాధికారాలు కట్టబెట్టేశారు. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో హైడ్రా కోరలు మరింత పదునెక్కేలా చర్యలు తీసుకోవటమే కాదు.. దీనికి సంబంధించిన మరిన్ని అధికారాల్ని దఖలు పర్చటమే కాదు.. చట్టబద్ధతను కల్పించేలా చర్యలు తీసుకోవటం తాజా పరిణామం. అవుటర్ రింగు రోడ్డు లోపల ఉన్న చెరువులు.. కుంటలు.. నాలాలతో పాటు వాటి ఎఫ్ టీఎల్.. బఫర్ జోన్ల పరిరక్షణ.. అధికారాలన్నీ హైడ్రాకే అప్పజెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి డివ్యుటేషన్ మీద 169 మంది అధికారులు.. 940 మంది పొరుగుసేవల సిబ్బందిని హైడ్రాలో నియమించేందుకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర కాబినెట్ నిర్ణం తీసుకుంది. ఇతర శాఖల మాదిరి హైడ్రాకు ఉన్న అధికారాల్లో పూర్తి స్వేచ్ఛను కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలో మున్సిపాలిటీలు.. వివిధ శాఖలకు సంబంధించిన అన్ని అంశాలను హైడ్రాకు అప్పగిస్తూ.. ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 అర్బన్ స్థానిక సంస్థలతో పాటు.. ఇటీవల గ్రేటర్ లో చేర్చిన 51 పంచాయితీలను దీని పరిధిలోకి తీసుకువస్తున్నారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన రాష్ట్ర కేబినెట్ భేటీలో వివిధ అంశాల్ని చర్చించారు. హైడ్రాకు అధిక ప్రాధాన్యతను కల్పించారు. వివిధ ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన కీలక అధికారాల్ని హైడ్రాకు దఖలు పర్చిన వైనం ఆసక్తికరంగా మారింది. దీంతో హైడ్రా సూపర్ పవర్ గా మారిందని చెప్పాలి. దీని కోరలు పదునెక్కటమే కాదు.. చెరువుల బఫర్ ల్యాండ్ ను.. ఎఫ్ టీఎల్ లలో చేపట్టే నిర్మాణల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించేందుకు అవకాశం ఇవ్వనున్నారు.

# ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు..?

## బీసీలకు రాజకీయ పార్టీ పెట్టాల్సిందే

- రాజ్యాధికారంలో వాటా కై పోరాటం చేయాలి
- తెలంగాణకు చివరి ఓసీ సీఎం రేవంత్ రెడ్డే
- రాబోయే రోజుల్లో వచ్చేది బీసీ సీఎమ్మే
- బీసీలు తెగించి పోరాడే సమయం అసన్నమైంది
- 30 బీసీ సంఘాలు, 80 కుల సంఘాల సమావేశంలో పలువురు వక్తలు
- సమావేశంలో పాల్గొన్న బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ వీహెచ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నేత మధుసూధనాచారి తదితర నేతలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో బీసీలు తెగించి పోరాడే సమయం అసన్నమైనదని పలువురు బీసీ నేతలు వ్యాఖ్యానించారు. రాజ్యాధికారం కోసం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు పోరాటం చేస్తామని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ వాదం బలంగా ఉందని, రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయని, బీసీల్లో వచ్చిన చైతన్యం చూసి ఆయా పార్టీల అగ్రనేతల్లో వణుకు మొదలయ్యిందన్నారు. రాజకీయ పార్టీ ఏర్పాటుతోనే తమ సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందన్నారు. బీసీల్లో ఆర్థికంగా బలమైన నేతలు ఎంతో మంది ఉన్నా..రాజకీయ పార్టీలు వారిని ఎదగనీయకుండా అగ్రకుల సామాజిక వర్గం అడ్డుకుంటుందని, ఆర్.కృాష్ణన్న నేతృాత్వంలో పార్టీని ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం లక్డీకపూల్లోని హోటల్ అశోకలో 30 బీసీ సంఘాలు, 80 కుల సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతారావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నేత మధుసూధనాచారి, ఇందిరా శోభన్, రామలు, జగన్ మోహన్ తదితర నేతలు హాజరు కాగా..ఎర్ర సత్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీసీ నేతలు లాల్ కృాష్ణ ,గుజ్జ కృాష్ణ, గుజ్జ సత్యం సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృాష్ణయ్య మాట్లాడుతూ గత 76 ఏళ్లుగా రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అయినా..ప్రత్యేక తెలంగాణలో అయినా ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీలకు అండగా ఉన్నారని తెలిపారు. జన గణనలో కుల గణనకు తమ పార్టీ అనుకూలంగా ఉందన్నారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణకు చివరి ఓసీ సీఎం రేవంత్ రెడ్డే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42% రిజర్వేషన్లు, జన గణనలో కుల గణన కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకునేలా తానే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. ఇది నా బాధ్యత అని తెలిపారు. రాబోయే 2028లో తెలంగాణలో బీసీ సీఎం ఉంటారని జోస్యం చెప్పారు. తెలంగాణలో ఖాళీగా ఉన్న 6 మంత్రి పదవులు బీసీలకే ఇవ్వాలని అన్నారు. బీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలోని 16లక్షలు, రాష్ట్రంలోని 2 లక్షల ఉద్యోగాల భర్తీలో ఈబీసీలకు పెద్ద పీట వేసేందుకు పాలకులు కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈబీసీని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుని తీరాలని బీసీలకు పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న నాయకులందరూ ముక్తకంఠంతో ఎన్నికల లో చేసిన వాగ్దానం ప్రకారం స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచకుండా కుట్ర చేస్తుందని విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లో పెంచే వరకు ఎన్నికలు జరపబోమని హెచ్చరించారు. సమావేశంలో బీసీ నేతలు నీలం వెంకటేశ్, గొరిగె మల్లేష్, రాంకోటి, జిల్లపల్లి అంజి, అనంతయ్య, రామకృాష్ణ లతో పాటు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బీఎస్పీ, టిడిపి అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కేంద్రానికి చెందిన తీర్మానాలు –

1. ఎన్నికల వాగ్దానం ప్రకారం బి.సి రిజర్వేషన్లను 20 శాతం నుంచి 40 శాతంకు పెంచాలి. అన్యాయపరమైన చట్ట పరమైన అడ్డంకులు తొలగించడానికి రాజ్యాంగం సవరణకు ఒత్తిడి చేయాలి. ఇండియా కూటమి ద్వారా ప్రైవేట్ బిల్లు పెట్టాలి.
2. బీసీ కులగణన చేపట్టడానికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డెడికెడెట్ బీసీ కమిషన్ వెంటనే నియమించాలి.
3. పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.
4. కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి .బి.సి ల అభివృాద్ధికి విద్యా అభివృాద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్,ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
5. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి / ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టును తీసుకరావాలి.
7. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమీ లేయర్ ను తొలగించాలి.
8. రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.
9. ప్రపంచీకరణ సరళీకృాత ఆర్థిక విధానాలు రావడంతో ప్రైవేటు రంగంలో పెద్దయెత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలి.
10. సుప్రీమ్ కోర్టు –హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ/బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలి.
11. కేంద్ర స్థాయిలో రెండు లక్షా కోట్ల బడ్జెట్ తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి.
12. కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి.

రాష్ట్రానికి చెందిన తీర్మానాలు –

1. ప్రస్తుతం యున్న 12 బి.సికుల పెడరేషన్ల ను బి.సి కార్పొరేషన్లుగా మార్చాలి.
2. పెండింగ్ లో ఉన్న 5వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే మంజూరు చేయాలి.
3. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణం లక్ష రూపాయలు ఇవ్వాలి..
4. ఇంజనీరింగ్/ఇంటర్/పి.జి/డిగ్రీ/ఫార్మసీ/ఎంసిఏ/ఎంబిఏ కోర్సులు చదివ బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులు ప్రభుత్వమే భరించాలి.
5. ప్రైవేటు యూనివర్సిటీ లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెట్టాలి.
6. ప్రతి కులానికి ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి త్యేకంగా ఆత్మగౌరవ భవనాలు ఇచ్చిన 42 కులాలకు ప్రత్యేకంగా ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి.

## పదేళ్లు కవిత ఏం చేసిందో

# బయటపెడతాం

### మంత్రి కోమటిరెడ్డి సంచలన ఆరోపణలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏం చేసిందో బయటపెడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ చిన్న పిల్లోడు కాదని... ఆయన ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. కేటీఆర్ దగ్గర ఆధారాలు ఉంటే పేపర్ పట్టుకుని రావాలని మంత్రి కోమటిరెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం గాంధీభవన్లో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ కుటుంబంపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష నాయకుడు హోదా తనకు వద్దని కేసీఆర్ అంటున్నారు. అది హరీశ్రావుకు పోతుందేమో అని కేటీఆర్ బయపడుతున్నారు. కేటీఆర్ దోపిడీ వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం రాకముందే టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు టెండర్లు పిలిచారని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. సత్యం రామలింగరాజు కొడుకు కేటీఆర్ రైట్ హ్యాండ్ అని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రోజురోజుకూ బీఆర్ఎస్ పార్టీ ప్రభావం కోల్పోతోందన్నారు. ఆ పార్టీకి ప్రతిపక్ష నాయకుడు ఎవరో కూడా తెలియదని చెప్పారు. ఎమ్మెల్యేలు , మున్సిపల్ చైర్మన్లు పార్టీ వదిలిపెట్టి పోతుండటంతో దిక్కుతోచని స్థితిలో కేటీఆర్ మాట్లాడుతున్నారని చెప్పారు. కేటీఆర్ పదేళ్లు మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసి రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేసి అందులో రూ. 2 లక్షల కోట్లు ఆయన కుటుంబం దోచుకుందని మంత్రి కోమటిరెడ్డి విమర్శలు చేశారు. రూ. 8888 వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయో కేటీఆర్ లెక్కలు చెప్పాలని అడిగారు. కాళేశ్వరం స్కామ్ చేశారు, మేడిగడ్డ కూలిపోయింది ఎప్పుడు ఎవరు జైలుకు పోతారో తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్న ప్రభాకర్ రావును అమెరికా నుంచి రావద్దని కేటీఆర్ ,హరీష్ రావు అమెరికాకు పోయి చెప్పి వచ్చారని ఆరోపించారు. ప్రభాకర్ రావు వస్తే వీరు జైలుకు పోతారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అవడంతో ముఖ్యమంత్రి రేవంతడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ నీకు దమ్ముంటే రుజువు చేయి..దానికైనా మేము సిద్ధం అని మంత్రి కోమటిరెడ్డి సవాల్ విసిరారు. నీకు, మీ బావకు ఉన్న పంచాయితీల వల్ల కేసీఆర్ ఫ్రస్ట్రేషన్ అవుతున్నాడు. మంచి పనులు చేసినా.. నీకు దోపిడే కనిపిస్తోం ది..మీ కుటుంబంలాగా మేం దోచుకోలేదు. మీ పాలనలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి.. మేము ఒక్కటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్కు ఒక స్థానం కూడా రాదు. మీ పార్టీ ఎక్కడిది ప్రతిపక్ష నాయకుడు మీ నాయనా లేక హరీశ్రావా, మీ చెల్లెలా , నువ్వా.. కేటీఆర్ ముందు ఆ విషయం తేల్చుకో. మీరు నలుగురు కలిసి ప్రతిపక్ష నేత పాత్ర కోసం పోటీ పడుతున్నారు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సెటైర్లు గుప్పించారు.

## ఓవైసీ బ్రదర్స్‌కు ఉగ్ర సంబంధాలు

### బండి సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఓవైసీ బ్రదర్స్కు ఉగ్రవాదులతో సంబంధాలున్నాయని కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓల్డ్ సిటీ ఓవైసీ కనుసన్నల్లో ఉగ్రవాదుల అడ్డాగా మారిందని ఆరోపించారు. బీజేపీ సభ్యత్వ నమోదులో భాగంగా కరీంనగర్లో సంజయ్ ఆదివారం మాట్లాడారు. ఎంఐఎం పార్టీ మీటింగ్లో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ శనివారం మాట్లాడుతూ.. బండి సంజయ్కు ఇస్లామోఫోబియా పట్టుకుందని, అందుకే మదర్సాలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని అన్నారు. ఈ వ్యాఖ్యలకు బండి కౌంటర్ ఇచ్చారు. తనకు ఇస్లామోఫోబియా లేదనీ, ఓవైసీ మాత్రం హిందూ ఫోబియాతో ఇబ్బంది పడుతున్నాడని సంజయ్ విమర్శించారు. పోలీసులను తీసేసి తనకు 15 నిమిషాలు టైమిస్తే, దేశంలోని హిందువులందరినీ నరికి చంపేస్తానని అన్న వ్యక్తికి హిందూఫోబియా ఉన్నట్లేగా? అని అన్నారు. ఓవైసీ సోదరులు, ఎంఐఎం నేతలు, కార్యకర్తలు ఎన్నడూ వందేమాతర గేయాన్ని ఆలపించలేదని, ఏ ఫోబియా వాళ్లను ఆవుతుందో చెప్పాలన్నారు. హిందువులు లౌకిక విలువలను పాటిస్తూ పీర్ల పండగ జరుపుకుంటారని.. ఏనాడైనా ఓవైసీ హిందువుల పండగల్లో పాల్గొన్నారా? బొట్టు పెట్టుకుని హిందూ దేవతలకు నమస్కరించారా? అని ప్రశ్నించారు. తానెప్పుడు మదర్సాల గురించి మాట్లాడినా ఓవైసీ తెగ బాధపడిపోతారని, ఉగ్రవాదులతో సంబంధమున్న ఓ టెర్రరిస్టు ఓవైసీ కాలేజీలో ఫ్యాకల్టీగా పనిచేస్తూ దొరికింది నిజం కాదా అని బండి ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్లోని బిజ్నోర్ మదర్సాలో 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి దగ్గర మారణాయుధాలు దొరికాయి. అలాంటప్పుడు మదర్సాలు టెర్రరిస్టులను తయారు చేస్తున్నాయని అంటే ఓవైసీకి వచ్చిన బాధేంటి. దేశంలో ఎక్కడ ఉగ్రవాదులు పట్టుబడ్డా వారిలో కచ్చితంగా ఒక్కరికైనా పాత బస్తీతో సంబంధాలు ఉంటున్నాయి. ఓటు బ్యాంకు రాజకీయం కోసం ఉగ్రవాదులకు, రోహింగ్యాలకు ఎంఐఎం నేతలు ఆధార్, రేషన్ కార్డులిప్పించి ఆశ్రయం కల్పిస్తున్న మాట నిజం కాదా?. ప్రస్తుతం పాత బస్తీలోని కొన్ని ముస్లిం వర్గాలు ఓవైసీ కుటుంబ నియంతృాత్వ ధోరణితో విసిగిపోయాయి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే ఓల్డ్ సిటీని, న్యూ సిటీగా మార్చుతాం. ఓవైసీ కుటుంబానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అని బండి వ్యాఖ్యానించారు.

హైడ్రాపై..భాగ్యనగరంలో సంచలనం సృాష్టిస్తున్న హైడ్రాకు తాను వ్యతిరేకం కాదని బండి స్పష్టం చేశారు. అక్రమ కట్టడాలకు కారణమైన బీఆర్ఎస్ నేతలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కూల్చివేతల విషయంలో రాజకీయ ప్రలోభాలు ఉండకూడదని.. అక్రమ నిర్మాణాలు ఏ పార్టీవారివైనా కూల్చాల్సిందేనని డిమాండ్ చేశారు. అమృాత్ పథకం అక్రమాలపై ఫిర్యాదు చేస్తే కేంద్రం విచారిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, ఓటుకు నోటుకు కేసు విచారణ జరపలేదని, దీనిని బట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి ఆరోపించారు.

## కాళేశ్వరం వృథా ప్రాజెక్టు కాదని

# కాంగ్రెస్ ప్రభుత్వమే నిరూపించింది

### ఎల్లంపల్లి ప్రాజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం గొప్పలు చెప్పకోవడం విడ్డూరం : మాజీ మంత్రి హరీశ్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎల్లంపల్లి ప్రాజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ గొప్పలు చెప్పకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో వివక్షకు గురై, పెండింగ్ ప్రాజెక్టుగా మిగిలిన ఎల్లంపల్లి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చిందన్న విషయాన్ని మరిచిపోతున్నారని విమర్శించారు. పేరుకే బ్యారేజి పూర్తి చేశారు తప్ప నీళ్లు నింపింది లేదు, రైతులకు ఇచ్చింది లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలను గాలికి వదిలేశారని అన్నారు. ఎఫ్ఆర్ఎల్ 148 మీటర్ల వరకు భూసేకరణ కాలేదు. పునరావాస కాలనీలు పూర్తి చేయకపోవడంతో ముంపులోకి వచ్చిన గ్రామాల తరలింపు జరగలేదు. కరీంనగర్ మంచిర్యాల రాజీవ్ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మించలేదు. 144 మీటర్లకు నీరు చేరితే పాత లోలెవెల్ బ్రిడ్జ్ మునిగి పోయేది. రాకపోకలు బంద్ అయ్యేవి.

మీ హయాంలో ఎల్లంపల్లి బ్యారేజి పూర్తి అయినా పై కారణాల వలన పూర్తి స్థాయిలో నీరు నింపలేక నిరుపయోగంగా ఉండిపోయింది. తెలంగాణ వచ్చాకనే పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేసి, ముంపు బాధితులకు నష్ట పరిహారం చెల్లించి, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించి, రాజీవ్ రహదారిపై వేగంగా హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేసి ఎల్లంపల్లి జలాశయంలో ఎఫ్ ఆర్ ఎల్ 148 మీటర్ల వరకు 20 టీఎంసీల నీటిని నింపినం. అని హరీశ్రావు అన్నారు.

అది తమ ప్రభుత్వం సాధించిన ఘనత అని పేర్కొన్నారు. తాళం వేసితిని .. గొళ్ళెం మరచితిని అన్నట్టు మీరు అన్ని ప్రాజెక్టులను అప్పగించినట్టు ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా నిరుపయోగంగా మాకు అప్పగించితే దాన్ని రన్నింగ్ ప్రాజెక్టుగా మార్చామని హరీశ్రావు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ, పునరావాసం, హై లెవల్ బ్రిడ్జీ, రహదార్ల నిర్మాణం కోసం 2,052 కోట్ల రూపాయలు వెచ్చించిందని పేర్కొన్నారు. బరాజ్ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎల్లంపల్లి ప్రాజెక్టును ఒక కీలకమైన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చిన తర్వాతనే జలాశయం మీద ఆధారపడిన అన్ని ప్రాంతాలకు నీటిని అందించే పని ప్రారంభం అయ్యిందన్నారు. ఇదంతా జరిగింది తెలంగాణ ఏర్పడిన తర్వాతనే అన్న వాస్తవాన్ని పొన్నం ప్రభాకర్ గుర్తించకపోయినా కరీంనగర్ రైతాంగానికి తెలుసు అని స్పష్టం చేశారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు మీద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పన చేసిన ప్రాజెక్ట్ లో భాగమైన ఎల్లంపల్లి, నంది మేడారం, మిడ్ మానెరు, అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లు ఉన్నాయి అని పొన్నం గారు నిజాయితీగా ఒప్పుకున్నందుకు సంతోషమని హరీశ్రావు అన్నారు. ప్రాజెక్టును రీ ఇంజనీరింగ్ చేసినప్పుడు ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ సాగర్ దాకా అలైన్మెంట్ మార్చలేదని తాము గతంలో ఎన్నోసార్లు చెప్పామని గుర్తుచేశారు. సలహాల మేరకు ఈ ఆన్ లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యాన్ని పెంచామన్నారు. మీరు ప్రతిపాదించిన ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టులో మొత్తం జలాశయాల నిల్వ సామర్థ్యం కేవలం 14 టీఎంసీలే కానీ.. రీ ఇంజనీరింగ్ తర్వాత 141 టీఎంసీలకు పెరిగిందన్నారు. ఆ పెరిగిన జలాశయాల్లోకి ఈ రోజు నీటిని నింపగలిగారని అన్నారు.

అవి ఎల్లంపల్లి నుంచి లిఫ్ట్ చేసినా కూడా మీరు వినియోగించింది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం అయిన సదుపాయాలనే కదా అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి అప్పుడు ప్రాణహిత–చేవెళ్లలో భాగంగా ఉండేది.

రీ ఇంజనీరింగ్ తర్వాత ఇప్పుడు కాళేశ్వరంలో భాగమైందన్నారు. అవి కాళేశ్వరంలో భాగమైన ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లే అయినా కాళేశ్వరం వ్యవస్థ ద్వారా చేరిన గోదావరి నీళ్లే కదా అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతల ప్రక్రియ అర్థం అయితే పొన్నం ఈ రకంగా ఇవి కాళేశ్వరం నీళ్ళు కావు అనేవాడు కాదని హరీశ్రావు అన్నారు. కాళేశ్వరంలో ఎత్తిపోతల ప్రక్రియ గురించి కూడా గతంలో అనేక సార్లు వివరించామని.. అయినా అదే పాత పాట పాడుతూనే ఉంటారని అన్నారు.

పొన్నం మళ్లీ.. మళ్ళీ చెవుతున్నాను. శ్రీరాంసాగర్ వద్ద వరద ఉంటే, నీటి లభ్యత ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టులో లింకు–1, లింకు–2 లో పంపులు నడుపరు. ఒకవేళ శ్రీరాంసాగర్ వద్ద నీరు లేకపోతే, ఎల్లంపల్లి వద్ద నీటి లభ్యత ఉన్నట్టయితే లింకు–1 లో పంపులు నడపరు. లింకు–2 నుంచే ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు, అక్కడి నుంచి లింకు–4 లో ఉన్న పంపుల ద్వారా అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ కు నీటిని లిఫ్ట్ చేయడం జరుగుతుంది. ఈ రెండు చోట్ల నీరు లేని కాలంలోనే లింకు–1 లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ నుంచి ఎల్లంపల్లికి, అక్కడి నుంచి లింకు–2 లో పంపింగ్ ద్వారా మిడ్ మానేరుకు, అక్కడి నుంచి లింకు–4 లో పంపింగ్ ద్వారా ఎగువన ఉన్ననాలుగు జలాశయాలకు, శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం ద్వారా శ్రీరాంసాగర్ కు, మల్లన్నసాగర్ నుంచి నిజాంసాగర్‌కు, బస్వాపూర్ కు నీటిని పంపడం జరుగుతుంది. ఇదీ కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న వెసులుబాటు. అని తెలిపారు ఈ ఏడు శ్రీరాంసాగర్ వద్ద, ఎల్లంపల్లి వద్ద నీటి లభ్యత ఉన్న కారణంగా ఎల్లంపల్లి నుంచే నీటిని పంపింగ్ చేయగలిగినారు. అయితే ప్రకృాతి అన్ని సీజన్లలో ఈ రకంగా సహకరించే అవకాశం లేదు. ముఖ్యంగా రబీ సీజన్లో నీటిని మేడిగడ్డ వద్ద నుంచే లిఫ్ట్ చేయవలసి ఉంటుంది. కాళేశ్వరం మొత్తంగా ఒక సమగ్ర గోదావరి వ్యాలీ అభివృాద్ధి ప్రాజెక్టుగానే చూడాలి తప్ప విడివిడి ప్రాజెక్టులుగా చూడటం అనేది అవగాహనారాహిత్యం అవుతుంది. ఈ సంగతిని పొన్నం, ఇతర కాంగ్రెస్ నాయకులు గమనిస్తే మంచిది అని హరీశ్రావు అన్నారు.

కాళేశ్వరంలో ప్రాజెక్టులో ఒక చిన్న భాగమైన మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగిపోతే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కుంగిపోయినట్టు, ప్రాజెక్టు మీద ఖర్చు చేసిన లక్ష కోట్లు వృాథా అయిపోయాయని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్ నాయకులు అదే కాళేశ్వరం వ్యవస్థను మాత్రం బ్రహ్మాండంగా వినియోగించుకుంటున్నారు. వారు ప్రచారం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు వృాథా అన్న సిద్ధాంతాన్ని వారే అబద్దమని నిరూపిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉత్తర తెలంగాణకు జీవధార అని చెప్పకనే చెవుతున్నారు.

నేను మొన్నమల్లన్నసాగర్ ను సందర్శించినప్పుడు ఈ మాటనే అన్నాను. నేను నిజాలే చెప్పాను తప్ప మీ లెక్క అబద్దాలు చెప్పలేదు. దానికి పొన్నం భుజాలు తడుముకొని మేము ఎత్తిపోసింది కాళేశ్వరం నీళ్ళు కావు ఎల్లంపల్లి నీళ్ళు అని నీళ్ళు నమిలిండు.

ఎల్లంపల్లి నీరే అయినా అవి కాళేశ్వరం నీళ్లే.. ఎత్తిపోసింది కాళేశ్వరం పంపింగ్ వ్యవస్థ ద్వారానే అని ఒప్పుకోండి పొన్నం. ఇంత అద్భుతంగా పని చేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగం ఎట్లా అవుతుంది ? కాళేశ్వరం ఉపయోగం ఏమిటో రైతాంగానికి, ప్రజలకు తెలుసు. తెలువనిది మీకు, మీ సహచరులకు. తెలువదన్న సంగతి కూడా మీకు తెలువదు అని హరీశ్రావు అన్నారు. ఉత్తర తెలంగాణ సీనియర్ నాయకుడిగా పొన్నం ప్రభాకర్ కాళేశ్వరం ప్రాజెక్టులో లింకు–1 పునరుద్దరణపై దృాష్టి పెట్టాలని హరీశ్రావు సూచించారు. పునరుద్ధరణ పనులు పూర్తి చేసి 2025 వానాకాలం పంట కాలానికైనా లింకు–1 ని వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. అది కదా మీ ప్రభుత్వం చేయవల్సింది. ఈ పని పూర్తి చేపించి ఉత్తర తెలంగాణ రైతాంగం పట్ల మీ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని సలహా ఇచ్చారు.. కాళేశ్వరం ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందిందో మీ నీళ్ళ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినే అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. అప్పుడే మరచిపోయారా పొన్నం? మళ్ళీ మీ మంత్రి చెప్పిన ఆయకట్టు వివరాలు మీకు గుర్తు చేయదలుచుకున్నాను

# సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలి

- తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుంది
- భార్య సోదరుడు బావమరిది కాకుండా ఏమవుతారు?
- రేవంత్ రెడ్డి తరచుగా చెప్తున్నది ఫోర్త్ సిటీ కాదు.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ..
- కేటీఆర్ సంచలన కామెంట్స్



తెలంగాణ బ్యూరోప్రతినిదిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ రెడ్డి పదవిని ఊడబీకటానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప ఉద్యోగాలు పోయినట్లే రేవంత్ కూడా తన ఉద్యోగం కోల్పోబోతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందని కేటీఆర్ అన్నారు. భార్య సోదరుడు బావమరిది కాకుండా ఏమవుతారు? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తరచుగా చెప్తున్న ఫోర్త్ సిటీ కాదని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని అన్నారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా.. సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయానని సీఎంకు కూడా తెలుసునని అన్నారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సీజే వద్దకు మంత్రి పొంగులేటి తనతో కలిసి రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

టెండర్లలో తప్పులేమీ జరగలేదంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ సవాల్ విసిరారు. సీజే దగ్గరకు రావడం ఇష్టం లేదంటే.. ఢిల్లీ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దగ్గరకైనా రావాలన్నారు. సీఎం ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని టెండర్లు రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఫిరాయింపులపై సీఎం, మంత్రులు.. న్యాయవ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలసి సింగరేణిని ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. సింగరేణి వ్యవహారంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేలంపాటకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నవ్వుతూ వెళ్ళి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. సింగరేణి లాభాల్లో కార్మికుల వాటాను ప్రభుత్వం తగ్గించిందని ఆరోపించారు. లాభాల్లో వాటాను 33శాతం కాకుండా.. 16.9శాతమే పంచుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్షా 90వేలు కాదని.. రూ. 3లక్షల 70వేలు బోనస్గా ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల వాటా తగ్గింపుపై గుర్తింపు సంఘం ఏఐటీయూసీ స్పందించాలన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన అభిప్రాయం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వాటా పెంచాలని కార్మికులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలసి ఒత్తిడి చేయాలని సూచించారు. సింగరేణి కార్మికులకు బీఆర్ఎస్ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు.

# మరో పోరుకు కాంగ్రెస్ సై

- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేనా..?
- బీసీ రిజర్వేషన్ కలిసొచ్చేనా..?
- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆ తదుపరి ఇరు తెలుగు రాష్ట్రాల్లోనూ గడ్డు పరిస్థితులను చవిచూసింది. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినప్పటికీ తెలంగాణలోనూ ఆ పార్టీ ప్రభావం పూర్తిగా కోల్పోయింది. ప్రత్యేక రాష్ట్రం సాధించిన పేరుతో రెండు సార్లు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే కొలువుదీరింది. దాంతో ఆ పదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ పేరు కూడా వినిపించకుండా పోయింది. పార్టీలోని ముఖ్యనేతలు, కింది స్థాయి నేతలు సైతం పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. దాంతో ఉన్న కేడర్లో రోజురోజుకూ మనోస్థైర్యం దెబ్బతింది. రెండు టర్మ్ ఎన్నికల్లోనూ పార్టీకి పరాభావం తప్పలేదు. ఇక.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం.. ఆయనకు పీసీసీ చీఫ్ పదవి ఇవ్వడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా పార్టీ జీవం పోసుకుంది. అనూహ్యంగా పార్టీ ఊపందుకుంది. పార్టీలో రేవంత్ రెడ్డి కీ రోల్ పోషిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. ప్రతీ అభ్యర్థి తరఫున ప్రచారం చేశారు. రాష్ట్రమంతటా పర్యటించారు. అటు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులను తీసుకొచ్చి వారితో ప్రచారం చేయించారు. ఫైనల్గా ఫలితం సాధించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ అటు పార్లమెంట్ ఎన్నికల్లో హవా కొనసాగించింది. 8 పార్లమెంట్ స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఊపు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి కలిసొచ్చిందని చెప్పొచ్చు. అయితే.. ఇప్పటికే రెండు బిగ్ టాస్కను ఎదుర్కొన్న కాంగ్రెస్.. ఇప్పుడు అధికారిక హోదాలో మరో ఎన్నికల టాస్క్ను ఎదుర్కోబోతోంది. అవే స్థానిక సంస్థల ఎన్నికలు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద టాస్క్ కాబోతున్నాయి. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతీ జిల్లాల్లోనూ మెజార్టీ స్థానాల్లో వన్ సైడ్ తీర్పు వచ్చింది. చాలా పంచాయతీలపై గులాబీ జెండాలే రెపరెపలాడాయి. ఇంకా.. వందల సంఖ్యలో పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అవి కూడా బీఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి. అయితే.. గతంలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రభావం చూపిన దాఖలాలు లేవు. ఇప్పుడు రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రావడంతో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందా..? లేదా..? అనే చర్చ జోరుగా సాగుతోంది. లోకల్ బాడీస్ ఎన్నికల్లో ఆ పార్టీ సత్తా చాటితేనే పార్టీకి మరింత బలం పెరుగుతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే.. అసెంబ్లీ ఎన్నికల వేళ బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆ పార్టీ చెప్పింది. తన మేనిఫెస్టోలోనూ పొందుపరిచింది. కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ను ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల సమయం ముగిసింది. గత జనవరి 31తోనే సర్పంచుల పదవీ కాలం



ముగిసింది. దాంతో అప్పటి నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు బీసీ రిజర్వేషన్ అమలు చేశాకే స్థానిక సంస్థలు నిర్వహించాలని అటు ప్రతిపక్షాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి. ఇటు ప్రభుత్వం పెద్దలు కూడా దీనిపై క్లారిటీ ఇచ్చారు. రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలకు పోతామని చెప్పారు. అయితే.. బీసీ రిజర్వేషన్లు అమలైతే రాష్ట్రంలో బీసీలకు స్థానాలు పెరుగుతాయి. బీసీ రిజర్వ్ సంఖ్య పెరుగుతుంది. దాంతో ఈ రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీకి ఏ మేరకు కలిసి వస్తుందా..? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. బీసీ రిజర్వేషన్లను ఆ పార్టీ ఏ మేరకు సద్వినియోగం చేసుకొని.. ఏ మేరకు ఫలితాలు సాధిస్తుందా..? అని జోరుగా చర్చ నడుస్తోంది.



# వివాదంతో పెరిగిన లడ్డూ ఘుమఘుమలు

- భారీగా కొనుగోలు చేస్తున్న భక్తులు
- నెయ్యి మార్చినట్టు ప్రకటనే కారణం

తిరుమల లడ్డూకి వినియోగించేది జంతువుల కొవ్వా? ఆవు నెయ్యా? ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యల తర్వాత భక్తుల్లో నెలకొన్న ప్రశ్న ఇది. యస్.! గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు ప్రసాదం తయారీలో ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వినియోగించారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు. ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఇక లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు టీటీడీ మాజీ ఛైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. దీనిపై తన కుటుంబంతో సహా ప్రమాణం చేయడానికి సిద్ధమేనని చంద్రబాబుకు సవాల్ విసిరారు వైవీ సుబ్బారెడ్డి. ఇదిలా ఉంటే.. అసలు తిరుమల లడ్డూ తయారీ ఎలా జరుగుతుంది.? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు? 2021వ సంవత్సరం నుంచి ఇప్పటిదాకా అసలేం జరిగింది.? ఆ వివరాలు..



### తిరుపతి లడ్డూ వివాదంలో 10 ముఖ్యాంశాలు

1. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా వైఎస్ జగన్ ప్రభుత్వం వ్యవహరించిందని చంద్రబాబు ఆరోపించారు. లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కూడా ఉందనే విషయం తేలిందని ఆయన చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడే ప్రయత్నాలు ప్రారంభించామని ఈ నెల 18న టీడీపీ, బీజేపీ, జనసేన ఎమ్మెల్యేల సమావేశంలో ఆయన వ్యాఖ్యలు చేశారు.
2. లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన నెయ్యిలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు, చేపనూనె ఉందని ఎన్ డీ డీ బీ కాఫ్ సంస్థ నివేదిక తెలిపిందని టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. నెయ్యి నాణ్యత ఎస్ విలువ 97.96 నుంచి 102.04 మధ్య ఉండాల్సి ఉండగా... పరిమితికి మించి 116.09గా ఉందని తేలింది.
3. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా చంద్రబాబు నెయ్యి అంశాన్ని తెరమీదికి తెచ్చారని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కల్తీ నెయ్యి వ్యవహారం కట్టుకథ అని ఆయన చెప్పారు. నెయ్యి సరఫరా చేసే ప్రతి ట్యాంకర్ ఎన్ ఏబీఎల్ సర్టిఫికెట్ తెస్తారని ఆయన గుర్తు చేశారు.
4. నెయ్యి విషయంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై తిరుమల ఆలయంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. మరోవైపు తనపై చంద్రబాబు ప్రభుత్వం విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ విచారణను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
5. తిరుపతి లడ్డూ తయారీకి 50 ఏళ్లుగా కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ నందిని బ్రాండ్ నెయ్యిని సరఫరా చేస్తోంది. అయితే 2023 తర్వాత ఈ సంస్థ టీటీడీకి నెయ్యిని సరఫరా చేయలేదు. తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేయడం సాధ్యం కాదని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ ప్రక్రియకు దూరంగా ఉంది.
6. నెయ్యి కల్తీకి బాధ్యులైన ఏ ఒక్కరిని కూడా వదలబోమని చంద్రబాబు చెప్పారు. తిరుమలకు 200 ఏళ్ల చరిత్ర ఉంది. భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయనే బాధ నాకూ ఉందన్నారు.
7. బాలాజీ లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వుందని తేలడం అపచారమని తిరుమల మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు చెప్పారు. గతంలో తాను అప్పటి టీటీడీ ఈవో, ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్టుగా చెప్పారు.
8. దేశంలోని అన్ని దేవాలయాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు జాతీయస్థాయిలో సనాతన ధర్మ రక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. తిరుపతి లడ్డూకు ఉపయోగించిన నెయ్యి కల్తీలో బాధ్యులను వదలబోమని ఆయన చెప్పారు.
9. లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిని సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ సంస్థ తమ సంస్థపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చింది. నియమ నిబంధనల మేరకే నెయ్యిని సరఫరా చేశామని ప్రకటించింది.
10. లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు తప్పుడు ప్రచారంతో నీచరాజకీయాలకు తెరతీశారని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. విష ప్రచారం, నీచ రాజకీయాలు చేయడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారని ఆయన మండిపడ్డారు.

తిరుమల లడ్డూ తయారీలో చాలా జాగ్రత్త తీసుకుంటారు. తిరుమల లడ్డూకు ప్రతీ రోజూ 300-500 లీటర్ల నెయ్యిని వినియోగిస్తుంది టీటీడీ. టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలల కొకసారి టెండర్లు పిలిచి ఇ-ప్రోక్యూర్ మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. ఇన్ని అంచెలు దాటి కల్తీ నెయ్యి, అది కూడా జంతువుల కొవ్వు నుంచి తీసింది వాడటం అనే టాపిక్ భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. 2021 మార్చి వరకు టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా అయ్యేది. 2021 మార్చి లో జరిగిన టెండర్లలో ఎల్-3 గా నిలిచింది. అయినా కూడా ఎల్-1, ఎల్-2 అనుమతితో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ తిరుమలకు అవసరైన నెయ్యిలో కేవలం 20 శాతం సప్లై చేసింది. ఆ తర్వాత నుంచి మాత్రం టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. యూపీకి చెందిన ప్రీమియర్ ఎల్-1 గా, ఎల్-2గా ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసేందుకు అర్హత పొందగా కేజీ నెయ్యి రూ. 424 లు ప్రకారం టీటీడీకి సప్లై చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఈ ధరకు తమకు గిట్టుబాటు కాదంటూ కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ ప్రక్రియలోనే పాల్గొనలేదు. టీటీడీకి నాణ్యమైన నెయ్యిని తక్కువ ధరకు సరఫరా చేయలేమని ఫెడరేషన్ తేల్చి చెప్పింది. దీంతో తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి.

### భారీగా లడ్డూకు డిమాండ్

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి మహా ప్రసాదమైన లడ్డూకు డిమాండ్ భారీగా పెరిగింది. ఈ మధ్య కాలంలో తిరుమల లడ్డూ ప్రసాదం విషయం దేశ వ్యాప్తంగా సంచలనం అయిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఎంతో పుణ్యంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం అయిపోయిందన్న ఆరోపణలు వారి మనోభావాలను బాగా దెబ్బతీశాయి. లడ్డూ కోసం వినియోగించే స్వచ్ఛమైన ఆవు నెయ్యి కల్తీ అయిందని, ఆ నెయ్యిలో జంతువుల కొవ్వు, చేపనూనె కలిసిందన్న రిపోర్టులు హిందువుల ఆగ్రహానికి కారణం అయ్యాయి. ఏపీలో గత ప్రభుత్వం ఉండగా ఈ భారీ తప్పిదం జరిగిందని అధికార పార్టీ ఆరోపిస్తోంది. వారి హయాంలోనే నెయ్యి కాంట్రాక్టర్‌లను మార్చడంతో ఈ వివాదం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం మెడకు చుట్టుకుంది.

అయితే, తిరుమల లడ్డు చుట్టూ వివాదాలు తలెత్తిన నేపథ్యంలో లడ్డూ విక్రయాలు తగ్గి ఉంటాయని భావించినప్పటికీ అందుకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. తిరుమల లడ్డూ విక్రయాలు విపరీతంగా పెరిగాయి. లడ్డూ విక్రయాలపై నెయ్యి వివాదం ప్రభావం చూపలేదని దీన్ని బట్టి అర్థం అవుతోంది. లడ్డూ తయారీలో అపశ్రుతులు జరిగినా.. శ్రీవారి లడ్డూను పరమ పవిత్రంగానే భక్తులు భావిస్తున్నారు. గత నాలుగైదు రోజులుగా శ్రీవారి లడ్డూ వివాదం జరుగుతుండగా అనూహ్యంగా సెప్టెంబరు 19 నుంచి లడ్డూ విక్రయాలు పెరుగుతూ వచ్చాయి. 19వ తేదీన 3.59 లక్షలు, 20వ తేదిన 3.16 లక్షలు, 21 వ తేదీ 3.66 లక్షల లడ్డూలను శ్రీవారి భక్తులు కొనుగోలు చేశారు.

### నెయ్యి కాంట్రాక్టర్‌ను మార్చిన ప్రభుత్వం

తిరుమలకు సరఫరా చేస్తున్న నెయ్యి కాంట్రాక్టర్ గతంలో తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ కాగా.. వారు సరఫరా చేసిన ఆవు నెయ్యిలోనే జంతు నూనెల అవశేషాలు ఉన్నట్లుగా ఎన్‌డీడీబీ రిపోర్టులో వెల్లడైంది. అయితే, తాము స్వచ్ఛమైన నెయ్యినే సరఫరా చేశామని ఏఆర్ ఫుడ్స్ చెబుతోంది. ఈ కల్తీ రిపోర్టులు వచ్చాయన్న కారణంతో ప్రస్తుత ప్రభుత్వం నెయ్యి కాంట్రాక్టర్ ను మార్చినట్లుగా ప్రకటించింది. అంతేకాక, లడ్డూ తయారీలో వాడే పదార్థాల నాణ్యతను కూడా మరింత పెంచామని, తద్వారా సువాసన, రుచి మరింత పెరిగిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### స్వచ్ఛమైన ఆవు నెయ్యితోనే ప్రసాదం - ఈవో

ప్రస్తుతం తిరుమలలో స్వచ్ఛమైన ఆవు నెయ్యిని వాడ శ్రీవారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు రెండు రోజుల క్రితం స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్నందున, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా లడ్డూల నాణ్యత తక్కువగా ఉందని భక్తుల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తరువాత పోటు కార్మికులతో మాట్లాడిన తరువాత, మొదటిసారిగా నెయ్యి శాంపుల్స్ ను పరీక్ష కోసం బయటి ల్యాబ్‌కు టీటీడీ పంపిందన్నారు. ప్రస్తుతం టీటీడీకి ఐదు నెయ్యి సరఫరాదారులు ఉన్నారని అన్నారు. వారి ధరలు రూ. 320 నుండి రూ. 411 మధ్య ఉన్నాయని, వారి పేర్లు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, కృపరామ్ డైరీ, వైష్ణవి, శ్రీ పరాగ్ మిల్క్, ఏఆర్ డెయిరీ. ప్రాథమికంగా ఈ రేట్లతో స్వచ్ఛమైన నెయ్యిని సరఫరా చేయడానికి ముందుకు వచ్చాయన్నారు. కల్తీ నెయ్యిని పరీక్షించడానికి నమూనాలను బయటి ల్యాబ్‌లకు పంపుతామని, కల్తీ అని తేలితే బ్లాక్‌లిస్ట్ చేయనున్నట్లు వారిని హెచ్చరించినట్లు తెలిపారు. హెచ్చరించిన తర్వాత కూడా, ఏఆర్ ఫుడ్స్ పంపిన 4 నెయ్యి ట్యాంకర్లు నాణ్యత లేనివిగా ప్రాథమికంగా గుర్తించామన్నారు.

### చర్యలు ఉంటాయి - కేంద్రమంత్రి నడ్డా

తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జయ ప్రకాశ్ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడానని, వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పానని అన్నారు. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.











## రాహుల్ అవకాశాలని వృథా చేయకూడదు

చెన్నై: చెపాక్ వేదికగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టో భారత్ ఘన విజయం సాధించింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా 234 పరుగులకే ఆలౌటైంది.
దీంతో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో భారత బ్యాటర్ కేఎల్ రాహుల్ ప్రదర్శనపై ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే టీ20 జట్టులో స్థానం కోల్పోయిన రాహుల్కి ఈ సిరీస్ కీలకంగా మారింది. కానీ బంగ్లా సిరీస్ తొలి టెస్టో అంతగా ఆకట్టుకోలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్లో 52 బంతులు ఎదుర్కొని కేవలం 16 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచినా రెండో ఇన్నింగ్స్లో కాస్త దూకుడు ప్రదర్శించాడు. 19 బంతుల్లో నాలుగు బౌండరీలు సహా 22 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. అయితే, మొదటి ఇన్నింగ్స్లో ఇంకొన్ని పరుగులు చేస్తే బాగుండేదని భారత మాజీ ఆటగాడు, వ్యాఖ్యాత రవిశాస్త్రి కేఎల్ రాహుల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించాడు.
ఒక బ్యాటర్ తన సామర్థ్యాన్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంటుందని, వచ్చిన అవకాశాన్ని వృథా చేయనివ్వకూడదని పేర్కొన్నాడు.
కేఎల్ రాహుల్కి ఆడగల నైపుణ్యం, అనుభవం ఉంది. దానిని అతడు గ్రహించుకోవాలి. తాను అద్భుత ప్రదర్శన చేయగలనన్న అనే నమ్మకంతో గ్రౌండ్లో అడుగుపెట్టిన రోజు ఒక భిన్నమైన ఆటగాడిగా నిలుస్తాడు. రాహుల్ కెరీర్లో అద్భుతమైన ఇన్నింగ్సు ఉన్నాయి. 2021 లార్డ్స్లో సెంచరీ సాధించిన క్షణాలూ ఉన్నాయి. ఇవన్నీ అతని ఆటతీరుకి నిదర్శనం. అంతర్జాతీయ క్రికెట్లో 8వేల పరుగుల మైలురాయిని దాటినప్పుడు, తాను ఆడగలననే నమ్మకంతో లేడనే భావన స్పష్టంగా తెలిసింది. నిలకడగా ఆడుతూ, మంచి ప్రదర్శనలు ఇస్తే తప్ప తుది జట్టులో అతని స్థానం అలాగే ఉండదు అని వెల్లడించాడు.

# బంగ్లాపై భారత్ ఘన విజయం



- బంగ్లాతో రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ బోణీ
- లోకల్ బాయ్ అశ్విన్‌కు ఆరు వికెట్లు
- సిరీస్‌లో 1-0తో ఆధిక్యం
- 27నుంచి కాన్పూర్‌లో రెండో టెస్టు

చెన్నై: తొలి టెస్టులో బంగ్లాదేశ్పై భారత్ ఘన విజయం సాధించింది. 515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా 234 పరుగులకు ఆలౌటైంది. భారత్ 280 పరుగుల తేడాతో గెలిచింది. బంగ్లా కెప్టెన్ షాంటో (82) హాఫ్ సెంచరీ సాధించాడు. భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆరు వికెట్లు పడగొట్టాడు. రవీంద్రజడేజా 3, బుమ్రా ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్లో భారత్ 376 పరుగులు చేయగా.. బంగ్లాదేశ్ 149 పరుగులకే ఆలౌటైంది. అనంతరం భారత్ రెండో ఇన్నింగ్స్లో 287/4 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. దీంతో రెండు టెస్టుల సిరీస్లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్టు సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్ వేదికగా ప్రారంభం కానుంది.

**కాసేపే పోరాటం..**

ఓవర్నైట్ 158/4 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ను కెప్టెన్ షాంటోతో కలిసి షకిబ్ అల్ హసన్ (25) కాసేవు అడ్డుకోగలిగాడు. వీరిద్దరూ ఐదో వికెట్కు 48 పరుగులు జోడించారు. ఎప్పుడైతే లోకల్ బాయ్ రవిచంద్రన్ అశ్విన్ బంతిని అందుకొన్నాడో.. భారత్కు వికెట్లు రావడం ప్రారంభించాయి. షకిబ్ను ఔట్ చేసిన అశ్విన్ నాలుగో రోజు వికెట్ల వేటను ప్రారంభించాడు. అద్భుతమైన బంతికి లిటన్ దాస్ (1)ను జడేజా బోల్తా కొట్టించాడు. చివరి ఆరు వికెట్లలో అశ్విన్, జడ్డూ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. లంచ్ బ్రేక్ లోపే బంగ్లాను ఆలౌట్ చేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. తొలి ఇన్నింగ్స్లో సెంచరీతోపాటు ఆరు వికెట్లు తీసిన బౌలర్గా ఘనత సాధించాడు. అశ్విన్ ఇప్పటి వరకు టెస్టుల్లో 37 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు.

**డబ్ల్యూటీసీలో భారత్ పాయింట్లు ఇలా..**

బంగ్లాపై భారీ విజయంతో టీమ్ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ 71.07 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. బంగ్లాదేశ్ 39.3 శాతంతో ఆరో స్థానానికి పడిపోయింది.

## వాల్ష్, లయన్ రికార్డులు బద్దలు కొట్టిన అశ్విన్..!

భారత్ స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టో పలు రికార్డులు బద్దలు కొట్టాడు. తాజాగా ఇప్పటి వరకు టెస్టో అత్యధిక వికెట్ల జాబితాలో 8వ స్థానంలో ఉన్న కోట్నీ వాల్ష్ను వెనక్కి నెట్టేశాడు. ఇప్పటి వరకు 519 వికెట్లతో ఈ స్థానంలో ఉన్న కరేబియన్ బౌలర్ ఇప్పుడు తొమ్మిదో స్థానానికి పరిమితం అయ్యాడు. ఇక అశ్విన్ 522 వికెట్లతో ఈ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో మురళీధరన్ (800), వార్న్ (708), అండర్సన్ (704), కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), మెక్గ్రాత్ (563), లయన్ (530) మాత్రమే అశ్విన్ కంటే ముందున్నారు.
మరో 9 వికెట్లు తీస్తే ఆస్ట్రేలియా బౌలర్ నాథన్ లయన్ను దాటేస్తాడు. అతడిదే మరో రికార్డును మాత్రం అశ్విన్ తాజాగా దాటేశాడు. అదే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్లో అత్యధిక సార్లు ఐదు అంతకంటే ఎక్కువ వికెట్లు సాధించిన బౌలర్గా యాష్ నిలిచాడు. ఈ ఫీట్ను అతడు మొత్తం 11 సార్లు సాధించాడు. అదే లయన్ (10), కమిన్స్ (8), బుమ్రా (7), హాజిల్వుడ్ (6), సౌథీ (6) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.
భారత్ తరఫున నాలుగో ఇన్నింగ్స్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా యాష్ మరో ఘనత సాధించాడు. అతడు మొత్తం చివరి ఇన్నింగ్స్లో 99 వికెట్లు సాధించాడు. ఈ జాబితాలో 94 వికెట్లతో కుంబ్లే రెండోస్థానంలో ఉన్నాడు.
అశ్విన్ వయసు 38 ఏళ్ల ఐదు రోజులు. భారత్ తరఫున టెస్ట్ మ్యాచ్లో ఐదు వికెట్ల ఘనత సాధించిన అత్యధిక వయస్కుడు ఇప్పుడు అతడే. 69 ఏళ్ల క్రితం వినూ మన్కడ్ నెలకొల్పిన ఈ రికార్డును కూడా అతడు దాటేశాడు.
టెస్టుల్లో అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన రెండో బౌలర్గా యాష్ నిలిచాడు. 37 సార్లు అతడు ఐదు వికెట్ల ఘనత సాధించాడు. అశ్విన్ 101 టెస్టుల్లో ఈ ఘనత సాధించాడు. ఈ జాబితాలో తొలి స్థానంలో ముత్తయ్యా మురళీధరన్ (67) తొలిస్థానంలో నిలిచాడు. షేన్ వార్న్ కూడా 37 సార్లు తీసినా.. అందుకోసం 143 టెస్టులు పట్టాయి.
నేడు ఓవర్నైట్ 158/4 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ను కెప్టెన్ షాంటోతో కలిసి షకిబ్ అల్ హసన్ (25) కాసేపు పతనాన్ని అడ్డుకోగలిగాడు. వీరిద్దరూ ఐదో వికెట్కు 48 పరుగులు జోడించారు. ఎప్పుడైతే యాష్ బంతిని అందుకొన్నాడో..
భారత్కు వికెట్లు రావడం ప్రారంభించాయి.
షకిబ్ను ఔట్ చేసిన అశ్విన్ నాలుగో రోజు వేటను ప్రారంభించాడు. అద్భుతమైన బంతికి లిటన్ దాస్ (1)ను జడేజా బోల్తా కొట్టించాడు. చివరి ఆరు వికెట్లలో అశ్విన్, జడ్డూ చెరో మూడు పంచుకొన్నారు. లంచ్ బ్రేక్ లోపే బంగ్లాను ఆలౌట్ చేశారు.




మేం ఎక్కడైనా ఇంతే..


## విజయమే మా లక్ష్యం



చెన్నై: తొలి టెస్టులో బంగ్లాదేశ్ను ఓడించడంలో బౌలర్లు కీలక పాత్ర పోషించారని.. స్పిన్ ఆల్రౌండర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా అద్భుత ఆటతీరు ప్రదర్శించినట్లు భారత కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడించాడు. సెంచరీలు బాదిన శుభ్మన్ గిల్, రిషభ్ పంత్పైనా ప్రశంసల వర్షం కురిపించాడు. బంగ్లాను 280 పరుగుల తేడాతో టీమ్ఇండియా ఘన విజయం సాధించింది. గెలిచిన అనంతరం రోహిత్ శర్మ మాట్లాడాడు. అద్భుత విజయం సాధించాం. చాన్నాళ్ల తర్వాత టెస్టు క్రికెట్ ఆడాం. కానీ, క్రికెట్ నుంచి బయటకు వెళ్లలేదు.
వరుసగా మ్యాచ్లు ఆడుతూనే ఉన్నాం. వారం ముందే ఇక్కడికి వచ్చాం. అనుకున్నట్లుగానే ఫలితం రాబట్టాం. ప్రతి ఒక్కరూ తమ పాత్ర పోషించారు. రిషభ్ పంత్ టెస్టుల్లోకి అడుగు పెట్టి దాదావు 20 నెలలు అయింది. ఐపీఎల్, వరల్డ్ కప్లో ఆడినప్పటికీ.. దులీప్ ట్రోఫీ అతడికి చాలా ఉపయోగపడింది. గిల్ కూడా మళ్లీ టెస్టుల్లో మంచి ప్రదర్శన ఇచ్చాడు.
మేం భారత్లో ఆడినా.. వెలుపల ఆడినా ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించేందుకు పోరాడతాం. జట్టును అన్ని విధాలుగా బలోపేతం చేసుకున్నాం. నాణ్యమైన పేసర్లూ ఉన్నారు. లోకల్ బాయ్ రవిచంద్రన్ అశ్విన్కు తోడుగా రవీంద్ర జడేజా చెలరేగిపోయారు. బ్యాటింగ్లోనూ తమ సత్తా ఏంటో మరోసారి నిరూపించారు. అశ్విన్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేంలేదు. భారత్ తరఫున ఆడనప్పుడూ స్థానికంగా జరిగే తమిళనాడు ప్రీమియర్ లీగ్లో అశ్విన్ ఆడాడు. అతడికి ఇది కూడా కలిసొచ్చే అంశమే. టీఎన్పీఎల్లో చాలాసార్లు బ్యాటింగ్ చేయడం మేం గమనించాం అని రోహిత్ తెలిపాడు.

**ఇక్కడే స్టాండ్స్లో కూర్చొని ఎన్నో మ్యాచ్లు చూశా: అశ్విన్**

చెన్నైలో సొంత ప్రేక్షకుల మధ్య మ్యాచ్ ఆడటం ఎప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడ సీట్లలో కూర్చొని ఎన్నోమ్యాచ్లు చూశా.
స్టేడియాన్ని చాలా బాగా పునర్నిర్మించారు. నేనెప్పుడైనా సరే మ్యాచ్ను ఆస్వాదిస్తా. అప్పుడే మనమేంటో బయటకు తెలుస్తుంది. చివరి వరకూ పోరాడి విజయం సాధించడం ఎలాగో మన సహచరులు ఎన్నోసార్లు చేసి చూపించారు. తొలి ఇన్నింగ్స్లో శతకం చేయడానికి ప్రధాన కారణం రవీంద్ర జడేజా. అతడికి ధన్యవాదాలు చెబుతున్నా. తన మద్దతు లేకపోతే చాలా కష్టమయ్యేది. గతంలో ఎన్నో ఇబ్బందులు పడ్డా. వాటన్నింటిని నుంచి బయటపడటం కోసం తీవ్రంగా శ్రమించా అని అశ్విన్ వెల్లడించాడు.



## ఏ స్థానంలో వచ్చినా ఒకే..

### బాగా ఆడటమే ముఖ్యం : శుభమన్ గిల్

చెన్నై: చెన్నై వేదికగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా 234 పరుగులకు ఆలౌటైంది. అయితే, రెండో ఇన్నింగ్స్లో మ్యాచ్ ప్రారంభంలోనే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరడంతో మూడో స్థానంలో వచ్చిన శుభ్మన్ గిల్.. రిషభ్ పంత్తో కలిసి దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ చేసిన శతకాలతో టీమ్ఇండియాకు భారీ ఆధిక్యం లభించింది. ఇక సుదీర్ఘ ఫార్మాట్ క్రికెట్ జట్టులో మూడో స్థానంలో ఎవరిని ఆడించాలనే దానిపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయి.
2023లో పుజారా స్థానాన్ని అందిపుచ్చుకున్న శుభ్మన్ గిల్ వెస్టిండీస్ పర్యటనలో భాగంగా మూడు ఇన్నింగ్సు ఆడి 45 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటన నుంచి స్వదేశంలో జరిగిన ఇంగ్లండ్ సిరీస్ వరకు పేలవ ప్రదర్శనలు ఇస్తూ వచ్చాడు.
ఆ తర్వాత పుంజుకుని వైజాగ్లో జరిగిన రెండో టెస్టులో కీలక సెంచరీ చేశాడు. ఆ తర్వాత వరుస ఫిఫ్టీలు, సెంచరీలతో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ అతడి స్థానంపై వస్తోన్న విమర్శకులకు చెక్ పెట్టాడు. అయితే మూడో స్థానంపై వస్తోన్న చర్చల గురించి గిల్ స్పందించాడు.
నేను పరుగులు చేయనప్పటికీ ఈ స్థానంలో ఆడగలననే ఎప్పుడూ భావించాను. ఏ స్థానంలో ఆడామన్నది విషయం కాదు. నా ప్రదర్శన ఎలా ఉంది అనేది ముఖ్యం. నాకు పిచ్ ఎలా ఉన్నా ఎదుర్కోగలననే నమ్మకం ఉంది. ఇండియా ఏ, రంజీ ట్రోఫీల్లో ఆడినప్పుడు 5,4,3వ స్థానాల్లో కూడా బ్యాటింగ్కు వచ్చి పరుగులు చేశాను. ఓపెనింగ్లో కూడా పరుగులు సాధిస్తాననే నమ్మకం నాకుంది అని గిల్ వెల్లడించాడు.
ఇక బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్లో డకౌట్గా వెనుదిరిగిన గిల్.. రెండో ఇన్నింగ్స్లో శతకం(119)తో చెలరేగిపోయాడు. పంత్తో కలిసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు.

రోహిత్ కచ్చితంగా

## టైమర్ పెట్టి ఉంటాడు

### రోహిత్ శర్మ, అశ్విన్ మధ్య సరదా సన్నివేశం



చెన్నై: చెన్నై చెపాక్ వేదికగా బంగ్లాదేశ్తో జరిగిన తొలి టెస్టులో భారత్ 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఒకవైపు తొలి ఇన్నింగ్స్లో శతకం.. మరోవైపు రెండో ఇన్నింగ్స్లో ఆరు వికెట్లు పడగొట్టి.. అద్భుత ప్రదర్శన చేసిన అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం వ్యాఖ్యాత హర్షా భోగ్లే, కెప్టెన్ రోహిత్ శర్మ, ఆల్రౌండర్ అశ్విన్ మధ్య సరదా సన్నివేశం చోటు చేసుకుంది. ప్రజెంటేషన్ వేడుకలో రోహిత్ శర్మ.. హర్షా భోగ్లేతో సుదీర్ఘంగా మాట్లాడాడు. ఆ తర్వాత అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్ తీసుకోవడానికి పిలిచినప్పుడు రోహిత్ అతడికి సరదాగా ఓ సవాలు విసిరాడు. తన లాగా ఎక్కువ సేపు కాకుండా తొందరగా సంభాషణ పూర్తి చేయాలని చెప్పడంతో అశ్విన్ ఆ విషయాన్ని గుర్తు చేసుకుంటూ తన సంభాషణని ముగించాడు.
మనం సుదీర్ఘంగా మాట్లాడుకోవడానికి అవకాశం లేదు. ఎందుకంటే రోహిత్ నాకు ముందే కండీషన్ పెట్టాడు. మన సంభాషణ ఎంతసేపు కొనసాగుతుందో తెలుసుకోవడానికి అతడు కచ్చితంగా టైమర్ పెట్టి ఉంటాడు. దీంతో ఇప్పుడు అతడి కంటే తొందరగా నా సంభాషణ పూర్తి అవుతుంది అని అశ్విన్ చెప్పడంతో కెమెరాలన్నీ రోహిత్ వైపు మళ్లాయి. దీంతో రోహిత్, అశ్విన్తో పాటు అక్కడ ఉన్న వారందరూ నవ్వుకున్నారు.
అంతకుముందు ఆల్రౌండర్ అశ్విన్ని ఉద్దేశిస్తూ రోహిత్ మాట్లాడాడు. మీతో మాట్లాడటానికి అతడు వరుసలో ఉన్నాడు. జట్టుకి అవసరమైనప్పుడల్లా ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటాడు. తన వైపు చూసే ప్రతిసారీ.. బ్యాట్తోనో, బంతితోనో వెనకడుగు వేయకుండా అద్భుత ప్రదర్శనలు ఇస్తాడు. అవకాశం వచ్చిన ప్రతిసారీ జట్టు కోసం కష్టపడి మంచి ఇన్నింగ్సు ఆడతాడు అని అశ్విన్పై ప్రశంసలు కురిపించాడు.

## 92 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయం

### అరుదైన ఘనతను ఖాతాలో వేసుకున్న టీమిండియా

చెన్నై: భారత క్రికెట్ జట్టు సరికొత్త రికార్డు సృష్టించింది. బంగ్లాదేశ్పై 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమ్ఇండియా టెస్టు క్రికెట్లో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పటి వరకు 580 టెస్టులు (బంగ్లాతో మ్యాచ్ను కలుపుకొని) ఆడిన భారత్.. 179 విజయాలు సాధించింది. మరో 178 ఓటములు, 222 మ్యాచ్లను డ్రా, ఒకటి టైగా ముగించింది. ఇలా పరాజయాల కంటే గెలుపులే అధికం కావడం ఇదే ప్రథమం. అత్యధిక టెస్టు విజయాలు నమోదు చేసిన నాలుగో టీమ్ భారత్ కావడం విశేషం. ఈ ప్రయాణంలో భారత జట్టు సారథ్య బాధ్యతలను 36 మంది చేపట్టారు. మొదటి కెప్టెన్ సీకే నాయుడు నుంచి ప్రస్తుత కెప్టెన్ రోహిత్శర్మ వరకు ప్రతిఒక్కరూ జట్టుని ముందుండి నడిపించి ఎన్నో విజయాలను.. మరెన్నో జ్ఞాపకాలనూ అందించారు. ఈ 92 ఏళ్లలో 314 మంది క్రికెటర్లు టెస్ట్ మ్యాచ్లు ఆడారు.



# రాజాసాబ్ పై పుకార్లు



కల్కి 2989 ఏడి రూపంలో భారీ బ్లాక్‌బస్టర్‌ని సాధించాడు ప్రభాస్. ఈ సినిమా 1000 కోట్లుపైగా వసూలు చేసింది. ఈ సంవత్సరంలో అతిపెద్ద హిట్ చిత్రం ఇది. పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ తదుపరి రొమాంటిక్ హారర్ కామెడీ రాజా సాబ్‌లో కనిపించనున్నారు. మారుతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ సినిమా గురించి చాలా పుకార్లు ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నాయి. రాజా సాబ్ ఆడియో హక్కులు తక్కువ ధరకు అమ్ముడయ్యాయని ఇంతకుముందు ఒక గాసిప్ వైరల్ అయింది. అయితే ఈ నిరాధార ఊహాగానాలను టీమ్ తోసిపుచ్చింది. ఇప్పుడు ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా అక్టోబర్ 23న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్టు సోషల్ మీడియాలో మరో గాసిప్ వైరల్ అవుతోంది. అయితే ఈ పుకారు కూడా నిజం కాదు. టీమ్ ఇప్పట్లో టీజర్‌ను ఆవిష్కరించే ఆలోచనలో లేదు. ఈ చిత్రం ఏప్రిల్ 2025లో పెద్ద స్క్రీన్‌లలోకి విడుదలవుతుంది. విడుదల సమయానికి దగ్గరగా మాత్రమే ప్రచార కంటెంట్ ని విడుదల చేస్తారని సమాచారం. సినిమాను దిగజార్చేందుకు రూమర్‌లు క్రియేట్ చేస్తున్నారని, తప్పుడు వార్తలను నమ్మవద్దని అభిమానులను మేకర్స్ అభ్యర్థించారు. ఎలాంటి ప్రకటన అయినా ప్రొడక్షన్ హౌస్ నుండి నేరుగా వస్తుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రాజా సాబ్‌ను నిర్మిస్తోంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నారు.

# అఖిల్ ఛాలెంజ్

హిట్ విషయంలో అక్కినేని అఖిల్ చాలా పట్టుదలతోనే కనిపిస్తున్నాడని నిన్నటి రోజున తండ్రి నాగార్జున మాటల్ని బట్టి తెలుస్తోంది. హిట్ కొట్టిన తర్వాతే అభిమానుల ముందుకొస్తానని.. అంతవరకూ తన ముఖం చూపించనని బలంగా ఫిక్సైన విషయాన్ని నాగ్ అభిమానులకు చేర వేసారు. కాబట్టి అఖిల్ ని ఇప్పట్లో అభిమానులు బయట చూడటం కష్టమేనని అర్థమవుతుంది. అఖిల్ తాతయ్య ఏఎన్నార్ శత జయంతి వేడుకల్లోనూ పాల్గొనలేదు అంటే మునుముందు ఇంకే వేడుకలో కూడా కనిపించే అవకాశం లేదు. నాగార్జున సినిమా ఈవెంట్లలోగానీ, నాగచైతన్య సినిమా ఫంక్షన్లలో గానీ ఎక్కడికి అఖిల్ హాజరు కాదని తెలుస్తోంది. చివరికి టాలీవుడ్ నిర్వహించే ఇతర ఈవెంట్లకు కూడా హాజరు కాకపోవచ్చు. ముఖ్యంగా అఖిల్ కి క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. టాలీవుడ్ నిర్వహించే టోర్నీలో తప్పక పాల్గొంటాడు. కానీ ఈసారి అలాంటి ఈవెంట్లలో కూడా అఖిల్ పేస్ చూపించే అవకాశం కనిపించలేదు. కేవలం కెరీర్ పైనే దృష్టి పెట్టి పనిచేస్తున్నాడు. అఖిల్ పరాజయాలే అతన్ని ఇంతగా పట్టుదలకు దారి తీసినట్లు కనిపిస్తుంది. ఇంతవరకూ అఖిల్‌కి సరైన సౌండింగ్ హిట్ ఒకటీ లేదు. చేసిన సినిమాలు రెండు సోసోగా ఆడటం తప్ప! అక్కినేని బ్రాండ్ ఇమేజ్ ఎక్కడా మారు మోగింది లేదు అఖిల్ పరంగా. ఆ ఫ్యామిలీకి ఎలాగూ లవరో బోయ్ ఇమేజ్ ఉంది. అఖిల్ సోలోగా సాధించింది అంటూ లేదు. ఆ మధ్య ఏజెంట్ తో ప్రత్యేకమైన గుర్తింపు చాటాలనుకున్నాడు. దాన్ని పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా డిజైన్ చేసారు. కానీ చివరి నిమిషంలో డౌట్ రావడంతో పాన్ ఇండియా రిలీజ్ ని రద్దు చేసి తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేసారు. అఖిల్ కంటే ముందు వెనుక..ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన వారు కూడా హిట్లు కొట్టేస్తున్నారు. కానీ అఖిల్‌కి మాత్రం సాధ్యమవ్వడం లేదు. అందుకే అఖిల్ ఇప్పుడు బలమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్పు మంచిదే..పరాజయం మనిషిలో కసి పట్టుదల నింపుతుంది. కష్టపడే తత్వాన్ని రెట్టింపు చేస్తుంది. అఖిల్ లో ఇప్పుడవన్నీ మెండుగా కనిపిస్తున్నాయి. కానీ అఖిల్ చేసిన ప్రామిస్ మాత్రం అతి పెద్ద ఛాలెంజ్. దాన్ని ఛేధించి తీరాల్సిందే సుమీ.







# పవన్ కి "దేవర" స్పెషల్ థాంక్స్!

ప్రస్తుతం పాన్ ఇండియా ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవైటెడ్ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించారు. మరి భారీ యాక్షన్ తో కూడిన పీరియాడిక్ డ్రామాగా ఈ చిత్రం రిలీజ్ కి వస్తుండగా మన తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీ ప్లానింగ్ లు దేవర కోసం జరుగుతున్నాయి.
అలా ఏపీ ప్రభుత్వం దేవర కోసం 27 తెల్లవారు 12 గంటలతోనే మొదటి షోస్ కి పర్మిషన్స్ ఇవ్వడమే కాకుండా టికె ధరల పెంపునకు కూడా అనుమతి ఇచ్చారు. దీనితో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అలాగే ఉప ముఖ్యమంత్రి టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి కూడా తారక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.
తెలుగు సినిమాకి ఇంతలా సపోర్ట్ చేస్తూ నిలిచినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అలాగే సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ గారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా దేవర విషయంలో తారక్ ఆనందం వ్యక్తం చేసాడు. దీనితో పవన్, తారక్ అభిమానులు కూడా సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేస్తూ దేవర కోసం ఎదురు చూస్తున్నారు.

# రక్తపాత రాజ్యంలో కుట్రలు కుతంత్రాలు

సమంత- రాజ్ అండ్ డీకే కాంబినేషన్ గురించి ఇటీవల ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇంతకుముందు ఫ్యామిలీమ్యాన్ 2లో సమంతకు అవకాశం ఇచ్చిన రాజ్ అండ్ డీకే ఆ వెంటనే సిటాడెల్ ఇండియన్ వెర్షన్ హనీబన్నీ కోసం మరో అవకాశం కల్పించారు. సమంతతో భారీ షెడ్యూళ్ల కోసం కలిసి పని చేసారు. ఈ కలయిక బ్లాక్ బస్టర్ కలయిక. హనీ బన్నీ త్వరలోనే స్ట్రీమింగుకి రెడీ అవుతోంది.
ఇంతలోనే ఇప్పుడు రాజ్ అండ్ డీకేతో మరో వెబ్ సిరీస్ కోసం సమంత సర్వసన్నాహకాల్లో ఉంది. నెట్ ఫ్లిక్స్ సిరీస్ రక్త్ బ్రహ్మాండ్- ది బ్లడీ కింగ్‌డమ్ పేరుతో తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. రాజ్ అండ్ డీకే బృందం ఈ సిరీస్ చిత్రీకరణను ఇప్పటికే ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం, రాజ్ నిర్మాణ సంస్థ ఫిల్మ్ పెట్టుబడులు సమకూరుస్తోంది. రాహి అనిల్ బార్వే, దీర్ఘకాల సహకారి సీతా మీనన్‌తో భాగస్వామితో కలిసి ఈ సిరీస్ ని తెరకెక్కి స్తున్నారు. ఈ సిరీస్ ఆద్యంతం రక్త పాతానికి దారి తీసే పరిస్థితులను తెరపై అద్భుతంగా ఆవిష్కరించనున్నారని సమాచారం.



రక్తపాత రాజ్యంలో కుట్రలు కుతంత్రాలు, ద్రోహాలు రక్తి కట్టిస్తాయని చెబుతున్నారు. ఫ్యామిలీమ్యాన్ తరహాలో గ్రిప్పింగ్ స్టోరీతో ఈ సిరీస్‌ని నడిపించబోతున్నారు. దీనిలో ఆదిత్య రాయ్ కపూర్, సమంతా రూత్ ప్రభు, అలీ ఫజల్, వామికా గబ్బి తదితర తారాగణం నటిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక సిరీస్ ప్రీప్రొడక్షన్ కోసం టీమ్ చాలా కష్టపడింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ప్రధాన నటులు, ఆదిత్య రాయ్ కపూర్ -సమంతా రూత్ ప్రభు తమ పాత్రలను పరిపూర్ణంగా మలుచుకునేందుకు కఠినమైన కత్తి-యుద్ధ శిక్షణను తీసుకున్నారని వెల్లడించారు. ఇప్పుడు తమ పాత్రలకు తెరపై జీవం పోస్తున్నప్పుడు వారి నైపుణ్యాలకు పరీక్ష ఎదురు కానుంది. ది ఫ్యామిలీ మ్యాన్ మూడవ సీజన్ తో కలిసి రక్త బ్రహ్మాండ్ ని ఏకకాలంలో చిత్రీకరించాలనే డిమాండ్ ఉంది.

# నాని డబుల్ హ్యాట్రిక్

నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుసగా విజయాలు ఖాతాలో చేరుతున్నాయి. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ సక్సెస్‌లు అందు కున్నాడు. ఈ సినిమా రిలీజ్‌కి ముందే తదుపరి ప్రాజెక్టులు లైన్‌లో పెట్టాడు. ప్రస్తు తం హిట్ ఫ్రాంచైజీ నుంచి హిట్ -3లో నటిస్తున్నాడు. అలాగే శ్రీకాంత్



ఓదెలతో రెం డవ ప్రాజెక్ట్‌గా మరో చిత్రాన్ని పట్టాలెక్కిం చాడు. రెండు సిని మాలపై భారీ అంచనా లున్నాయి. శైలేష్ కొలను హిట్ ఫ్రాంచై జీతో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాల్లో తానో బ్రాండ్ అని నిరూపించాడు. అం దుకే హిట్ 3లో నేరుగా నాని హీరో అయ్యాడు. అంత వరకూ ఆ ఫ్రాంచైజీకి నాని నిర్మాతగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఈసారి శైలేష్ ఎలాంటి ఆసక్తికర కథ, కథనాలతో వస్తాడు? అన్న దానిపై అభిమానుల్లో సస్పెన్స్ కొనసాగుతుంది. అటు శ్రీకాంత్ సెకెండ్ ప్రాజెక్ట్ పై అంతకు మంచి ఆసక్తిగా కనిపిస్తుంది. తొలి సినిమా దసరాని 70-80 కాలంలో వెళ్లి తెరకెక్కించాడు. ఇందులో నాని ని ఊర మాస్ పాత్రలో కి తీసుకెళ్లాడు. నాని కెరీర్ లో ఓ మైల్ స్టోన్ చిత్రంగా చేసాడు. ఈ నేపథ్యంలో రెండవ చిత్రం నేపథ్యం ఎలాంటిది? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే ఇది ఓ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ స్టోరీ అని లీకులందుతున్నాయి. ఇది ఓ ప్రత్యేక తెగకు చెందిన స్టోరీగా వినిపిస్తుంది. నాని దసరాని మించి మాస్ లుక్ లో కనిపిస్తాడని అంచనాలు తెరపైకి వస్తున్నాయి. కొంత వాస్తవ కథను తీసుకుని కల్పితాన్ని జోడించి తెరకెక్కిస్తోన్న చిత్రంగా వినిపిస్తోంది. ఈ కథ కోసం శ్రీకాంత్ ఏడాదిన్నర పాటు పనిచేసాడు. ఇంకే హీరో ఛాన్స్ తీసుకోకకుండా కేవలం నాని కోసమే వెయిట్ చేసి మరీ తెరకెక్కిస్తున్నాడు? అంటే కిక్కించే అంశాలు చాలా ఉంటాయనే అభిమానులు గెస్ చేస్తున్నారు. మొత్తానికి నాని లైనప్ చూస్తుంటే డబుల్ హ్యాట్రిక్ పై కన్నేసినట్లు కనిపిస్తుంది. ఈ రెండింటి షూటింగ్ ఆర్డర్ లో పడిన తర్వాత తదుపరి డైరెక్టర్ ఖరారయ్యే అవకాశం ఉంది.

# దిశా ది బెస్ట్

ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనంతో ఆకట్టుకోవడం దిశా పటానీకే చెల్లింది. ఇంతకుముందు సీకే బ్రాండ్ ప్రచారకర్తగా రకరకాల డిజైనర్ లుక్స్ తో మతులు చెడగొట్టిన దిశా ఇప్పుడు మరో వాణిజ్య ప్రకటన కోసం ఇచ్చిన ఫోజులు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. దిశా అన్నివేళలా లుక్స్ పరంగా సంథింగ్ స్పెషల్ అందించాలని తపిస్తుంది. ఈసారి కూడా ఈ భామ ట్రెండీ లుక్‌తో కట్టి పడేసింది. ఇటీవల జైపూర్ లోని సిటీ ప్యాలెస్‌లో జరిగిన పోలో అసన్స్ ఈవెంట్‌లో రూపొందించిన ప్రకటన కోసం దిశా ఇలా సరికొత్త లుక్ లో ప్రత్యక్షమైంది. అద్భుతమైన మెరూన్ కలర్ మోనోక్రోమ్ దుస్తుల్లో దిశా ఈ వెన్యూ వద్ద మ్యాజిక్‌ను సృష్టించింది. దిశా ఫిగర్-గ్రేజింగ్ ఫిట్ అవతార్ కి తగ్గట్టు మెరూన్ కలర్ నెక్‌లైన్ బాడీసూట్ తో రియల్ స్టన్నర్ గా నిలిచింది. ఈ లుక్ చూశాక.. దిశా పటానీ పార్టీ గర్ల్ స్టైల్ ఆకట్టుకుందని అభిమా నులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవలి కాలంలో యువతరాన్ని హీటె క్కించిన ది బెస్ట్ లుక్ ఇది అంటూ ప్రశంసలు కురుస్తు న్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ఇటీవలే కల్కి 2989 ఏడిలో నటించింది. ప్రభాస్ మూవీతో పాన్ ఇండియా విజయం దక్కించు కుంది. టాలీవుడ్ స్టార్ ప్రభాస్ ఈ భామకు కెరీర్ బెస్ట్ విజయాన్ని అందించాడు. ఈ చిత్రంలో దీపిక పదుకొనే కీలక పాత్రను పోషించిన సంగతి తెలిసిందే.



# పెళ్లికి రెఢీ అంటోన్నక్వీన్

వివాదాలతో నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లోకొస్తోంది క్వీన్ కంగన. భాజపా తరపున పోటీ చేసి ఎంపీ అయ్యాక మరింతగా చెలరేగి కామెంట్లు చేస్తోంది. రాజకీయాలు తనకు చాలా ఇబ్బందులు క్రియేట్ చేస్తున్నా దేనికీ తలవొంచడం లేదు. కంగన నటించి స్వీయదర్శకత్వంలో తెరకెక్కించిన ఎమర్జెన్సీని రిలీజ్ కానివ్వకుండా కొన్ని సిక్కు గ్రూపులు అడ్డుకట్ట వేస్తున్న సంగతి తెలిసిందే. అదే క్రమంలో అప్పులు తీర్చుందుకు ముంబైలోని తన ఆఫీస్ కార్యాలయాన్ని కంగన అమ్ముకోవాల్సి వచ్చిందని మీడియాలో కథనాలొచ్చాయి. అదంతా అటుంచితే పరిస్థితులు ఎలా ఉన్నా కానీ కంగన తాను చేయాల్సినది చేస్తూ పోతోంది. తాజాగా కంగనా రనౌత్ తన వివాహ ప్రణాళిక గురించి వెల్లడించింది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుండి పార్లమెంటు సభ్యురాలు అయ్యాక తన ఆలోచన మారినట్టే కనిపిస్తోంది. తాను కూడా పెళ్లాడి ఒక కుటుంబాన్ని ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నానని క్వీన్ తాజా చాటింగ్ సెషన్‌లో తెలిపింది. నేను ఖచ్చితంగా పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని న్యూస్ 18 షోలో కనిపించిన సందర్భంగా చెప్పింది. అయితే ప్రస్తుత ఎంపి టర్మ్ సమయంలో వివాహం జరుగుతుందా? అని ప్రశ్నించగా కంగనా బదులిస్తూ .. ప్రస్తుత గడువు ముగిసిన తర్వాత పెళ్లి చేసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని భావిస్తున్నాను అని అంది. పెళ్లి చేసుకోవాలనుందని కంగనా రనౌత్ బహిరంగంగా చెప్పడం ఇదే తొలిసారి కాదు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.